Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION.,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 164 పేజీలు - 08
బుధవారం, సెప్టెంబర్ 6, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# తెలంగాణ బీజేపీలో టికెట్ రేస్

**- ఎమ్మెల్యే ఆశావహుల నుంచి బీజేపీ దరఖాస్తులు - తొలిరోజు 182 అప్లికేషన్లు**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అధికార పార్టీ బీఆర్ఎస్ నుంచి 115 సీట్లకు అభ్యర్థులను సీఎం కేసీఆర్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ సైతం ఆశావహుల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. తాజాగా బీజేపీ నేతల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. ఈ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న ఆశావహుల నుంచి సోమవారం నుంచి దరఖాస్తులు తీసుకుంటోంది. ఈ ప్రక్రియ సెప్టెంబర్ 10న ముగియనుంది. అయితే తొలిరోజు రికార్డు స్థాయిలో 182 దరఖాస్తులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి, జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్, మల్లేష్ కౌంటర్ ఇంచార్జీలుగా బీజేపీ నేతల నుంచి అసెంబ్లీ టికెట్ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి అప్లికేషన్లు తీసుకుంటున్నారు. బీజేపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న నేతలు ఎవరైనా మీడియాతో మాట్లాడినట్లు తెలిస్తే వారి అప్లికేషన్స్ పక్కన పెట్టాలని కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పరిశీలకులను ఆదేశించారు. ఎన్నికల్లో బీజేపీ విజయంపై ఫోకస్ చేయాలని, పార్టీ గెలుపు కోసం మాత్రం ఆలోచించాలని నేతలకు కిషన్ రెడ్డి సూచించారు.

**ఒక్కొక్కరు 2 నుంచి 3 అప్లికేషన్లు**

బీజేపీ టికెట్ కోసం నేతల నుంచి తొలిరోజు విశేష స్పందన లభించింది. మొత్తం 182 దరఖాస్తులు రాగా, వీటిని కేవలం 63 మంది నేతలు సమర్పించారు. అంటే ఒక్కో నేత దాదాపు 3 స్థానాల నుంచి సీట్లు ఆశిస్తున్నారు. తమకు ఎక్కడి నుంచి సీటు వస్తుందో అర్థం కాక, అప్లికేషన్ ఫీజు కూడా లేకపోవడంతో ఆశావహులంతా 3 చోట్ల టికెట్ ఆశిస్తూ దరఖాస్తులు సమర్పించారు. తొలి ప్రాధాన్యత సీటు దక్కపోతే, వేరే చోట నుంచి బరిలోకి దిగాలని ఆశిస్తున్నారు. సెప్టెంబర్ 10న దరఖాస్తుల గడువు ముగియనుండగా

6లో ▶

## 'భారత్'గా మారనున్న ఇండియా.?

**- రాష్ట్రపతి ఆహ్వాన పత్రికతో రచ్చ రచ్చ**

**- జీ20 దేశాధినేతలకు రాష్ట్రపతి భవన్‌లో విందు**

**- ప్రెసిడెంట్ ఆఫ్ భారత్‌గా ముద్రించిన పత్రిక**

**- బీజేపీపై విమర్శలు గుప్పిస్తోన్న ప్రతిపక్షాలు**


On the occasion of G20 Summit
The President of Bharat
requests the pleasure of the company of
at Dinner
on Saturday, September 09, 2023 at 2000 hrs
RSVP
Protocol Section
Ministry of External Affairs
Venue
Multifunction Hall Level
Bharat Mandapam
New Delhi
Dress: Formal/National Dress

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కేంద్రంలోని మోదీ సర్కారు మరో కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది. దేశం పేరును 'ఇండియా' నుంచి 'భారత్'గా మార్చనుందా? అంటే అవుననే సమాధానం వస్తోంది. ఈ నెల 8 నుంచి 10 వరకూ ఢిల్లీలో జీ20 కూటమి శిఖరాగ్ర సదస్సు జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో జీ20 దేశాధినేతలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 9న విందు ఇవ్వబోతున్నారు. ఈ సందర్భంగా విందు కోసం రాష్ట్రపతి భవన్ ఆహ్వాన పత్రికలను ముద్రించింది. అయితే, ఈ ఆహ్వాన పత్రికల్లో 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని పేర్కొనడంతో దేశ వ్యాప్తంగా చర్చ మొదలైంది. ఈ విందులో విదేశీ దేశాధినేతలతో పాటు ముఖ్యమంత్రులు హాజరవుతారు. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి అధికారిక కార్యక్రమానికి మొదటిసారిగా 'ఇండియా'కు బదులు 'భారత్' అని ఆహ్వాన పత్రికపై

6లో ▶

## 47 పార్టీలకు కవిత లేఖ

**- మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఒత్తిడి చేయాలని విజ్ఞప్తి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ల బిల్లుపై గట్టిగా పట్టుబడుతున్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని భావిస్తున్నారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో అయినా మహిళా బిల్లును ఆమోదించాలి డిమాండ్ చేస్తున్నారు. అందుకోసం ప్రయత్నాలు కూడా మొదలుపెట్టేశారు. ఇందులో భాగంగా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు లేఖ రాశారు ఎమ్మెల్సీ కవిత. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో అయినా మహిళా బిల్లును ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడి తీసుకురావాలని రాజకీయ పార్టీలను కోరారామె. రాజకీయ విభేదాలను పక్కనబెట్టి రానున్న కాలంలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి ప్రాధాన్యం

6లో ▶

## వైఎస్ఆర్‌సీపీ ఎన్నికల ప్రణాళిక దారితప్పిందా.?

**- కరెంట్ కోతలు, ఆర్థిక సమస్యలతో**



అమరావతి (ప్రశ్న న్యూస్) అధికారంలో ఉన్న పార్టీ ఎన్నికలకు వెళ్లే ముందు తీసుకునే జాగ్రత్తలు చాలా పక్కాగా ఉంటాయి. ముందుగా ప్రజలకు కనీస అవసరాల విషయంలో ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకుంటారు. అంటే కరెంట్, నీరు వంటివి. ఇందు కోసం పక్కా ప్రణాళికలు వేసుకుంటారు. ఎందుకంటే వీటిలో తేడా వస్తే ప్రజల ఆగ్రహం ఎక్కువగా కనిపిస్తుంది. అదే సమయంలో సంక్షేమపథకాలను సమయానికి అందించడమే కాదు అవసరం అయితే ఒకటి, రెండు ప్రారంభిస్తారు కూడా. అయితే ఈ రెండు విషయాల్లో ఏపీ ప్రభుత్వం ప్రణాళిక దారి తప్పినట్లుగా కనిపిస్తోంది. ఏపీలో పథకాలకు నిధులు ఆలస్యం కావడం వరుసగా కరెంట్ కోతలు విధించాల్సి వస్తూండటమే దీనికి కారణం.

**కరెంట్ కోతల వెనుక ప్రణాళిక లేకపోవడమే కారణం**

ఏపీలో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు తగ్గ అవసరాన్ని డిస్కంలు తీర్చలేకపోతున్నాయి. పరిశ్రమలకు అధికారికంగా పవర్ హాలీడే ప్రకటించారు. లోడ్ రిలీఫ్ పేరుతో గృహ అవసరాలకూ కోతలు విధిస్తున్నారు. లోడ్ రిలీఫ్ పేరుతో విధిస్తున్న అప్రకటిత కోతలతో ప్రజలు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్న సందర్భాలు ఉన్నాయి. వర్షాలు లేకపోవడం వల్ల జల విద్యుత్ తగ్గిపోయింది. కానీ బొగ్గులు సరైన విధంగా అందబాటులో ఉంచుకుంటే కరెంట్ కొరత తలెత్తేది కాదు. తెలంగాణలో ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో

6లో ▶

## కోట్లు కురిపిస్తున్న లిక్కర్ కిక్కు

**- తెలంగాణ సర్కారుకు రికార్డు స్థాయిలో ఆదాయం**

**- తొమ్మిదేళ్లలో 2 లక్షల కోట్ల ఆదాయం**

**- కేవలం ఆగస్టు నెలలో 6 వేల కోట్ల ఆదాయం**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ సర్కారుకు లిక్కర్ కిక్కు మామూలుగా లేదు. మద్యం అమ్మకాలతో ప్రభుత్వానికి దండిగా ఆదాయం వస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఏకంగా రూ.2 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందంటే అర్థం చేసుకోవచ్చు ఎంతగా ఆదాయం వస్తుందో. అందులోనూ 2021 సంవత్సరం నుంచి మద్యం అమ్మకాల నుంచి

6లో ▶

## చంద్రబాబు డబుల్ స్కాం.?

**- రంగంలో దిగిన మరో విభాగం**



అమరావతి (ప్రశ్న న్యూస్) తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఆదాయపు పన్ను శాఖ అధికారులు పంపించిన నోటీసులు రాజకీయంగా దుమారం రేపుతోంది. దీనిపై ఇప్పటికే పెద్ద ఎత్తున విమర్శల జడివానను ఎదుర్కొంటోన్నారాయన. అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, మంత్రులు చంద్రబాబుపై ఘాటు విమర్శలు సంధిస్తోన్నారు. తాత్కాలిక రాజధాని నిర్మాణ పనులను అప్పగించిన ప్రతి కాంట్రాక్ట్ సంస్థ నుంచి భారీగా ముడుపులు తీసుకున్నారనే ఆరోపణలను ఎదుర్కొంటోన్నారు చంద్రబాబు. 118,98,13,207 కోట్ల రూపాయల లంచాన్ని తీసుకున్నట్లు ఐటీ శాఖ గుర్తించింది. ఈ కేసులో ఐటీ శాక అధికారులు దర్యాప్తు సాగిస్తోన్న కొద్దీ.. కొత్త విషయాలు వెలుగులోకి వస్తోన్నాయి. చంద్రబాబు కోడ్ భాష వాడినట్లు తేలింది. 8,000 కోట్ల విలువైన కాంట్రాక్ట్ పనులు అప్పగించిన షాపూర్జీ పల్లోంజీ, లార్సన్ అండ్ టూబ్రో సంస్థల నుంచి ముడుపుల రూపంలో తన పీఏ పెండ్యాల శ్రీనివాస్ ద్వారా 118 కోట్ల రూపాయలను తీసుకున్నారని, ఈ వ్యవహారంలో ఎవరికీ దొరక్కుండా ఉండటానికి కోడ్ లాంగ్వేజ్‌ను వినియోగించినట్లు తెలుస్తోంది.
ఈ కేసులో తాజాగా ఏపీ సీఐడీ అధికారులు కూడా రంగ ప్రవేశం చేశారు. ఆదాయపు పన్ను

6లో ▶

## ఇలా ఇంకెన్ని సార్లు.?

**- బండి సంజయ్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం**

**- విచారణకు హాజరుకాకపోవటంపై అసహనం**

**- అమెరికాలో ఉండటంతో హాజరుకాని బండి సంజయ్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ తీరుపై తెలంగాణ ఉన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. రూ.50 వేల జరిమానా కూడా విధించింది. అయితే.. కరీంనగర్ ఎమ్మెల్యేగా ఉన్న మంత్రి గంగుల కమలాకర్ ఎన్నిక చెల్లదంటూ బండి సంజయ్ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్ మీద ఇప్పటికే హైకోర్టులో పలుమార్లు విచారణ జరగ్గా మంగళవారం విచారణ జరిగింది. అయితే విచారణ సందర్భంగా క్రాస్ ఎగ్జామినేషన్‌కు బండి సంజయ్ హాజరవకపోవటంపై ధర్మాసనం

6లో ▶

## టీచర్స్ డే వేళ టీచర్లకు జీతాల్లేవు

**- వైసీపీ సర్కారుపై పవన్ కల్యాణ్ విమర్శలు**



అమరావతి (ప్రశ్న న్యూస్) ఉపాధ్యాయ దినోత్సవం వేళ వైసీపీ ప్రభుత్వంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ విమర్శలు గుప్పించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సర్కారు ప్రభుత్వ ఉపాధ్యాయులపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తోందని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని టీచర్లకు పవన్ కల్యాణ్ టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అమ్మానాన్నల తర్వాత అదే స్థాయి ఆప్యాయత, వాత్సల్యం గురువుల వద్దే లభిస్తాయని పవన్ చెప్పుకొచ్చారు. గురు దేవుళ్లు ఎలాంటి ప్రతిఫలం కోరుకోకుండా విజ్ఞానాన్ని పంచుతారని, శిష్యుల విజయాలనే తమవిగా భావిస్తారని అన్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు

6లో ▶

## భాగ్యనగరంలో భారీ వర్షం

**- పొంగిపొర్లుతున్న మూసీ నది - చెరువులను తలపిస్తోన్న రహదారులు**

**- ఎక్కడికక్కడ స్తంభించిన ట్రాఫిక్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌లో భారీ వర్షాల ధాటికి జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిండుకున్నాయి. దీంతో అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మూసీ నది ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తోంది. దీంతో అధికారులు ముందు జాగ్రత్త చర్యగా మూసారాంబాగ్ బ్రిడ్జిపై రాకపోకలను నిలిపివేశారు.

6లో ▶

## ఔర్ ఏక్ బార్.. కేసీఆర్ సర్కార్

**- తెలంగాణలో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే**

**- బీఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టించటం ఖాయం**

**- రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ జోస్యం**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎన్నికల హడావుడి మొదలైంది. ఇప్పటికే వ్యూహాలు ప్రతి వ్యూహాలతో అన్ని ప్రధాన పార్టీలు కసరత్తు మొదలుపెట్టాయి. ఈసారి ఎలాగైనా అధికారం చెపట్టాలని అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ పావులు కదుపుతున్నాయి. కాగా ఇప్పటికే రెండు సార్లు అధికారం చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ మూడో సారి కూడా అధికారం చేపట్టి హ్యాట్రిక్ కొట్టాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే గులాబీ బాస్ కేసీఆర్ వ్యూహాలు ప్రతిపక్షాలకు అందని రేంజ్‌లో ఉంటాయన్న టాక్ రాజకీయ వర్గాల్లో నడుస్తుంటుంది. అయితే అందుకు తగ్గట్టుగానే ఈసారి ఎన్నికల్లో కూడా కేసీఆర్‌కు

6లో ▶

# జడివానకు చెరువులుగా మారిన జంటనగరాలు

- కుండపోత వర్షానికి నగరం సంద్రం గా మారింది.
- ఆకాశంలో మెరుపు మెరిసింది, నగరం తడిసింది.
- పలుచోట్ల పాతభవనాలు కూలాయి, భారీ చెట్లు నేలకూలాయి.
- తెరిచిన మ్యాన్ వోల్స్ లో పసిప్రాణం గల్లంతు.
- ఐటీ ఉద్యోగులు వర్క్ టూ హెూం.
- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాలనీలు బస్తీలు చెరువులు గా మారాయి.
- మూడ్రోజులు క్రితమే వాతావరణశాఖ హెచ్చరిక, జిహెచ్ఎంసి మొద్దు నిద్ర.
- కురుస్తున్న భారీ వర్షంలో అధికారులు,నేతలు ఫోటోలతో బిజీ బిజీ .
- జంటజలశయల్లో నీళ్ళు ఫుల్, రెండు గేట్లు ఎత్తివేత.







కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎడతెరిపిలేకుండా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి.మూడు రోజుల క్రితమే వాతావరణ శాఖ అధికారులు అల్పపీడన ద్రోణి ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వెల్లడించారు.తెలంగాణ రాష్ట్రం లో పదకొండు జిల్లాలో ఆరెంజ్ ఘంటికలు మోగుతున్నాయి అంటూ వాతావరణ శాఖ హెచ్చరించారు.ఈ నేపథ్యంలో హైదరాబాద్ మహానగరం లో ఉన్న ఐటీ ఉద్యోగులు వర్క్ టూ హెూం చేసుకోవాలి అని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.నిన్న కురిసిన భారీ వర్షాలకు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నా నార్సింగ్ మున్సిపాలిటి పరిధిలోని మంచి రేవుల గ్రామంలో బాలాజీ నగర్ కాలనీలో ఇళ్లల్లో కి వర్షం నీళ్లు, ప్రతి ఇంట్లో నీరు,బురద.అక్కడ స్థానిక ప్రజలు వర్షం నీళ్లతో ప్రజలు తీవ్ర వస్థలు.రంగరెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం లో రెండు రోజులుగా వికారాబాద్ అనంతగిరి కొండల్లో కురుస్తున్న భారీ వర్షాలకు శంకర్ పల్లి ఫతేపూర్ మూసి వాగు ఉదృతంగా ప్రవహిస్తుంది.ఈ వాగు ఉదృతకి గండిపేట జలాశయాలకు వరద నీరు భారీగా చేరుతుంది.నిండుకుండల మారిన గండిపేట చెరువునుచూడటాని కి ప్రజలు భారీగా తరలి వనస్తున్నారు.గండి పేట జలాశయం ఇన్ఫ్లో 1500 క్యూసెక్కులు. పూర్తి గా నిండిన జలాశయం నుంచి ఆరు గేట్లు ఎత్తివేత. అలాగే రెండు అడుగుల మేరఎత్తి 1380 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు అధికారులు. హిమాయత్ సాగర్ కు పెరిగిన వరద ప్రవాహం.ఇన్ ఫ్లో 2500 క్యూసెక్కులుగా నమోదు.నీటి ఉదృతను దృష్టి లో పెట్టుకొని రెండు గేట్లు ఎత్తివేత, మొత్తం నాలుగు గేట్లు ఎత్తి 2746 నీటిని దిగువకు వదిలారు అధికారు లు.మరో భయంకరమైన విషయం నగరంలో చోటు చేసుకుంది .కుత్బుల్లాపూర్నియోజకవర్గంలో ప్రగతి నగర్ ఎన్ఆర్ఐ కాలనీ పక్కనే ఉన్న తుర్క చెరువు వరద నీటిలో కొట్టుకుపోయిన నాలుగేళ్ల పసి బాలుడు.బాచుపల్లి పరిధిలో ప్రగతి నగర్ లోని స్పెషల్ గర్డేనియా ఫ్లాట్ నెంబర్ జీ:3 లో నివాసం ఉంటున్న సంతోష్ రెడ్డి, శ్యామలా దంపతులకు మిధున్ అనే బాలుడు ఉన్నాడు.ఈ పసి బాలుడు ఉదయం 11 గంటల సమయంలో అపార్ట్మెంట్ ముందు ఉన్న నాలాలో కాలు జారి గల్లంతయ్యిండు. మిధున్ పడిపోయిన సంఘటన స్థలం నుంచి కిలో మీటరు దూరంలో తుర్కచెరువు ఉంది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అపార్ట్మెంట్ ముందు ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించగా మిధున్ నాలాలో పడిపోయిన దృశ్యాలుగమనించిన అధికారులు వెంటనే గజ ఈతగాళ్లు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయంతో బాలుడుఆచూకీ తెలుసుకున్నారు.కూత్బుల్లపూర్ ఎమ్మెల్యే వివేక్ బాలుడు తల్లిదండ్రులను ఓదార్చి,ధైర్యం ఇచ్చిన ఆ కుటుంబంలో చీకటి నింపిన భారీ వర్షం, జిహెచ్ఎంసి అధికారులు నిర్లక్ష్యమే అంటున్నారు స్థానికులు. రాజేందర్ నగర్ వాసులు. అలాగే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన డిప్యూటీ మేయర్ మోతేశ్రీలత. మేయర్ నగరంలో ఉన్న పలు డివిజన్ ప్రాంతం లో ఉన్నకాలనీలు బస్తీలు తిరుగుతూ జిహెచ్ఎంసి అధికారులకు సూచనలు చేస్తు,యుద్ధప్రాతిపదికన తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకున్నారు.నగర రహదారుల వర్షం నీళ్లు నిల్వకుండా సిబ్బంది కి సూచనలు సలహాలు చేశారు.అలాగే నగర ప్రజలు వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న నందునా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. సికింద్రాబాద్ ప్యాట్నీ నాల ఉదృతంగా ప్రవహిస్తోంది, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బందులు గురికాకుండా నీటి నిల్వలు వేంటనే తొలగించే విధంగా చర్య లు తీసుకోవాలని బేగంపేటలో ఉన్న ప్యాట్నీ నాలలో ప్లాస్టిక్, చెత్తా చెదారం వేంటనే తొలగిస్తే గాని నీటి ప్రవాహం సాఫీగా ప్రవహిస్తోంది అని ఇంజనీరింగ్ విభాగ అధికారులు ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సమయస్పూర్తి తో వ్యవహరించాలనిడిప్యూటీ మేయర్ మోతేశ్రీలత తెలిపారు.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోతెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజల అవస్థలు పడుతున్నారు అన్న విషయాన్నిగమనించిన మల్కాజిగిరి యంపీ నియోజకవర్గం, కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి , కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ సభ్యులు పాండు యాదవ్ నేతృత్వంలో సీతారాం పూర్, భవానీ నగర్, శ్రీనివాస్ కాలనీ,హర్షవర్ధన్ కాలనీ, భారత్ ఏవిన్యూ, సాయి కాలనీ, ప్రోగ్రెసివ్కాలనీ, రామన్న కుంట నిండు కుండలా నిండి రోడ్డు పై రెండు అడుగుల మేర నీళ్ళు ప్రవహించడం నేతలను ఆశ్చర్యానికి గురి చేసింది. అలాగే సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఇఓ మధుకర్ నాయక్, అధికారులు ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలకు సహాయార్థం రంగంలోకి దిగిన సియన్బీ సిబ్బంది .

# బీఆర్ఎస్ శాపంగా మారిన అంతర్గతపోరు

- పలు జిల్లాల్లో పెరుగుచున్న అసంతృప్తుల బెడద
- 35 మంది అభ్యర్తులు మారనున్నారా
- సిట్టింగులపై క్షేత్రస్థాయిలో తీవ్ర వ్యతిరేఖత
- గొంతు పెంచుతున్న అసంతృప్తులు
- అంతర్గత కుమ్ములాటలో కాంగ్రెస్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మరి కొన్ని రోజుల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలో విజయాన్ని పొంది అధికారాన్ని మళ్ళీ దక్కించుకొవాలనే కాంక్షతో అన్ని పార్టీల కంటే ముందే 115 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించిన కేసీఅర్ కు అసంతృప్తుల దిక్కర స్వరాలు కండిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇటీవల తాను సొంతంగా చేయించిన అంతర్గత సర్వే ఫలితాలే ఇందుకు నిదర్శనం. ప్రకటించిన అభ్యర్థులలో కనీసం 30 నుంచి 35 మందిని మార్చకపోతే బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం కష్టమనే విషయం స్పష్టమైంది. ప్రభుత్వ పాలనపై క్షేత్రస్థాయిలో 60శాతం మంది ప్రజలు సానుకూలంగా ఉన్నను దాదాపు 35 మంది ఎమ్మెల్యే అభ్యర్థులపై ఓటర్లు వ్యతిరేకంగా ఉన్నారని ఈ సర్వే సారాంశమని సమాచారం.

### 35 మంది ఎమ్మెల్యే అభ్యర్థులపై ఓటర్లు వ్యతిరేకం

మరోప్రక్క ముచ్చటగా మూడోసారి అధికారంలోకి కేసీఆర్ రావడం తథ్యమని తాజాగా ప్రశాంత్ కిషోర్ తేల్చాశారు. రాబోవు రోజుల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో రాజస్థాన్, చత్తీస్ గడ్ మాత్రమే కాంగ్రెస్ ఖాతాలోకి వెళుతుందని, తెలంగాణ బీఆర్ఎస్ ఖాతాలోకి, మధ్యప్రదేశ్ లో బీజేపీ జెండా ఎగరేస్తుందని పీకే తన సర్వేలోని ఫలితాలను విడుదల చేస్తు కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడం కష్టమని తేల్చారు. అంతర్గత గ్రూపులు, సమన్వయ లోపం కారణంగా కాంగ్రెస్ పార్టీ భారీగా నష్టపోతుందని పీకే స్పష్టం చేసారు. ఇక మూడోసారి కేసీఆర్ సీఎం కావడానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఆయన తేల్చారు. అదే సమయంలో కేసీఆర్ అంతర్గతంగా చేయించిన సర్వే భిన్నంగా ఉంది.

### మూడోసారి అధికారంలోకి కేసీఆర్

బీఆర్ఎస్ పార్టీ స్వయంగా చేసిన సర్వే ప్రకారం పలు సవాళ్లను గుర్తించింది. ప్రభుత్వ పనితీరుపై సంతృప్తి రేటు 60 శాతం ఉండగా పార్టీకి చెందిన 30-35 మంది సిట్టింగ్ అభ్యర్థులు స్థానిక ప్రజల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారని తేల్చడం ఆ పార్టీకి పెద్ద సవాల్ గా మారింది. కొన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు అంతర్గత వర్గపోరు ఉందని సర్వే వెల్లడించింది. అభ్యర్థిత్వంలో మార్పు రావడమే దీనికి ప్రధాన కారణంకాగా ఆదిలాబాద్లో సిట్టింగ్ ఎమ్మెల్యేల అనుచరులు, రెండవ శ్రేణి నాయకుల మధ్య విభేదాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఆ విభేదాలు నేతల మధ్య చిచ్చు పెట్టడమే కాకుండా ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి కారణం కావడానికి అవకాశాలు లేకపోలేదని తేల్చింది. ఇక కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో కూడా పార్టీ నేతల మధ్య విభేదాలు ఉన్నాయి. తాజాగా, మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో జోక్యం చేసుకోవద్దని తెలంగాణ మంత్రి హరీశ్‌రావును మల్కాజిగిరి ఎమ్మెల్యే హనుమంతరావు హెచ్చరిస్తు'నేను మల్కాజిగిరి నుంచి, నా కుమారుడు రోహిత్‌రావు మెదక్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నాం. మెదక్‌లో హరీష్‌రావు అంతు చూస్తా అంటు తీవ్రంగా హెచ్చరించారు. అలాగే నల్గొండలో కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజాదరణ బీఆర్ఎస్ అభ్యర్థుల ఓటమికి కారణం కానుంది. ఆ జిల్లాలోని ఆరు నుంచి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఓటమి దిశగా ఉన్నారని సర్వే వెల్లడించింది. బీఆర్ఎస్‌కు కంచుకోటగా భావిస్తున్న రంగారెడ్డి జిల్లాలో 3-4 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆ పార్టీకి గట్టిపోటీ ఎదురుకావచ్చని సర్వే అంచనా వేసింది. హైదరాబాద్ జిల్లాలోని సికింద్రాబాద్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ నియోజకవర్గాల్లో కూడా బీఆర్ఎస్‌కు సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది. ఈ సర్వేను అనుసరించి వచ్చే అసెంబ్లీ ఎన్నికలలోపు అంతర్గత విభేదాలను పరిష్కరించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు ప్రారంభించింది. ఇప్పటికే బుజ్జగింపుల పర్వాన్ని కొనసాగిస్తోంది. ఒక వేళ అప్పటికీ మెరుగుపడకపోతే, అభ్యర్థులను చివరి నిమిషంలో మార్చాల్సిన అవసరం ఉంది.మరి కేసీఅర్ ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే

# సీఎం జగన్ ఇసుకాసురుడైతే, భీమవరం ఎమ్మెల్యే భూబకాసురుడు

- యువగళంలో నారా లోకేష్ ఆరోపణలు



**భీమవరం (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇసుకాసురుడైతే.. భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ భూబకాసురుడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శలు గుప్పించారు. యువగళం పాదయాత్రలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నారా లోకేశ్ పాల్గొని మాట్లాడారు. భీమవరం వైసీపీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ భీమవరానికి పట్టిన క్యాన్సర్ గడ్డ అని మండిపడ్డారు. గ్రంధి శ్రీనివాస్ పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టలేదని ఆయన మాత్రం పెద్ద ప్యాలెస్ కట్టుకున్నారని ఎద్దేవా చేశారు. భీమవరం ఎమ్మెల్యే వైసీపీ కార్యకర్తలపైనే కేసులు పెట్టించారని విమర్శించారు. టిడ్కో ఇళ్లు ఉచితంగా ఇస్తామన్న హామీని నిలబెట్టుకోలేదనని ఆరోపించారు. భీమవరాన్ని మోడల్ టౌన్ గా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. డంపింగ్ యార్డు, రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామన్నారు. కిడ్నీ బాధితులకు డయాలసిస్ కేంద్రాన్నీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఉండి సెంటర్ లో వంతెన నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. ఆకివీడు పంచాయతీలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. టీడీపీ హయాంలో భీమవరంలో రూ. 1500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తు చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే రోడ్లు బాగు చేయిస్తామన్నారు.జగన్ పరాదాల్లో ఉంటాడని లోకేశ్ మాత్రం ప్రజల్లో ఉంటాడని నారా లోకేశ్ అన్నారు. జగన్ ది రాజారెడ్డి రాజ్యాంగం అయితే తనది మాత్రం అంబేడ్కర్ రాజ్యాంగం అని పేర్కొన్నారు. యువగళాన్ని తొక్కేస్తామన్నారని, ఇప్పుడు రాష్ట్రం అంతా యువగళమే అని అన్నారు. యువగళం దెబ్బకి వైసీపీ ఫ్యాన్ రెక్కలు విరిగిపోయాయని నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. జగన్ ముఖం మాడిపోయిందన్నారు. ఇప్పుడు రెచ్చగొట్టే ఫ్లెక్సీలు పెడుతున్నారని దుయ్యబట్టారు. జగన్ ఓ హాలిడే సీఎం అని అప్పుడప్పుడు రూ. కోట్లు ఖర్చు పెట్టి హాలిడేకి లండన్ వెళ్తారని లోకేశ్ ఆరోపించారు. 2 వేల కిలోమీటర్ల పాదయాత్రలో జనాల కష్టాలు చూశానని, కన్నీళ్లు తుడుస్తానని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి హామీ ఇచ్చారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రకటించినట్లు గుర్తు చేశారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని నారా లోకేశ్ అన్నారు.భీమవరంలో లోకేశ్ పాదయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వివాదానికి దారి తీసింది. భీమవరం ప్రకాశం చౌక్ వద్ద ఈ వివాదం చెలరేగింది. 'పేదలకు పెత్తందారులకు మధ్య యుద్ధం' పేరుతో వైసీపీ శ్రేణులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశాయి. దీనికి వ్యతిరేకంగా 'అబ్బాయ్ కిల్డ్ బాబాయ్' పేరుతో టీడీపీ శ్రేణులు ఫ్లెక్సీని కట్టాయి. దీంతో వివాదం చెలరేగింది. పోలీసులు, టీడీపీ కార్యకర్తలకు మధ్య వాగ్వాదం, అనంతరం తోపులాట జరిగాయి.

# విమోచన దినంపై ఎన్నికల ఎఫెక్ట్

- పెరేడ్ గ్రౌండ్ కోసం కాంగ్రెస్, బీజేపీ పోటాపోటీ




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ కేంద్రంగా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ పొలిటికల్ వార్ మొదలైంది. సీడబ్ల్యూసీ సమావేశాల తర్వాత సెప్టెంబర్ 17న పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీని కోసం మూడు రోజుల క్రితం రక్షణ శాఖకు కాంగ్రెస్ పార్టీ దరఖాస్తు చేసుకుంది. సభ నిర్వహణకు కాంగ్రెస్ అనుమతి కోరింది. అదే రోజు బీజేపీ కూడా పరేడ్ గ్రౌండ్స్ లోనే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలన్న లక్ష్యంతో ఉంది. గతేడాది పరేడ్ గ్రౌండ్స్‌లోనే కేంద్రం ఆధ్వర్యంలో బీజేపీ సభ నిర్వహించింది. సెప్టెంబర్ 17న హైదరాబాద్ లో పోటాపోటీ కార్యక్రమాలతో రాజకీయం వేడెక్కింది. తెలంగాణలో ఎన్నికలకు పార్టీలన్నీ రెడీ అవుతున్నాయ్. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. 115 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికపై స్క్రీనింగ్ కమిటీ కసరత్తు చేస్తోంది. బీజేపీ అభ్యర్థుల ఎంపిక పనిలో నిమగ్నమైంది. గెలుపే లక్ష్యంగా అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. రేపోమాపో తొలి జాబితాను విడుదల చేయనున్నాయి. ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పట్టుదలగా ఉంది. ఇందుకోసం తెలంగాణ కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది. హైదరాబాద్ వేదికగా సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహిస్తోంది. తద్వారా ఎన్నికల సమరశంఖం పూరించడమే కాకుండా పార్టీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యం నింపాలని నిర్ణయించుకుంది.తెలంగాణ విమోచనం దినానికి ఎన్నికల ఎఫెక్ట్ పడనుంది. సీడబ్ల్యూసీ సమావేశాలను ఈ నెల 16, 17 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. 17న సాయంత్రం హైదరాబాద్ సమీపంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయబోతోంది. హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో సభ నిర్వహించేందుకు అనుమతి కోరామన్నారు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. ఈ నెల 6న కేసీ వేణుగోపాల్ హైదరాబాద్ వచ్చి బహిరంగ సభ, సీడబ్ల్యూసీ సమావేశంపై సమీక్ష నిర్వహించనున్నారు. సీడబ్ల్యూసీ సమావేశానికి వచ్చే నేతలు ఈనెల 18 నుంచి ప్రచారం చేస్తారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. సెప్టెంబర్ 17న మేనిఫెస్టో విడుదల చేసేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు సిద్ధం చేస్తోంది.హెూం మంత్రి అమిత్ షా, సోనియాగాంధీ సభలను తలదన్నేలా ఏం మెసేజ్ ఇవ్వాలన్న దానిపై బీఆర్ఎస్ కసరత్తు చేస్తోంది. ఒకే రోజున ప్రత్యర్థి పార్టీల నేతల స్పీచ్‌లు ఉంటున్నందున రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపే విమోచనా దినోత్సవాలపై ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తుండటంతో ఆ రెండు పార్టీలు నిర్వహించే కార్యక్రమాలకు దీటుగా, పోటీగా ఏం చేయాలనే దానిపై గులాబీ నేతలు వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబరు 17కు ప్రాధాన్యత ఉంది. నిజాం పాలన అంతమై భారత యూనియన్‌లో హైదరాబాద్ రాష్ట్రం విలీనమైన రోజును ఒక్కో పార్టీ ఒక్కో విధంగా పాటిస్తోంది. విలీనం, విమోచనం, విద్రోహం లాంటి చర్చలు దీర్ఘకాలంగానే సాగుతూనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల దీన్ని అధికారికంగా నిర్వహిస్తోంది. బీజేపీ సెప్టెంబరు 17ను విమోచనా దినం గా పరిగణిస్తోంది. అధికార బీఆర్ఎస్ మాత్రం జాతీయ సమైక్యతా దినంగా ఉత్సవాలు నిర్వహిస్తోంది. అటు కాంగ్రెస్ పార్టీ ఇటు బీజేపీ నేతలు పరేడ్ గ్రౌండ్ కోసం పోటీ పడుతున్నాయ్. రక్షణ శాఖ అధికారులు ముందు దరఖాస్తు చేసుకున్న కాంగ్రెస్ పార్టీకి అనుమతిస్తారా.? లేదంటే బీజేపీ సభకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది.

# సంపాదకీయం

## పాన్ ఇండియా పేరుతో భారీ ఖర్చు

వర్తమాన సాంకేతిక విప్లవం అరచేతిలో ఇమిడిపోయింది. చేతి వ్రేళ్ళ చివరి నుంచి 'ప్రపంచ సినిమా' కళ్ళ ముందు సంపూర్ణమైన విశ్లేషణలతో ప్రత్యక్షమవుతుంది. నాసిరకం కథ, స్క్రీన్ ప్లేలను సగటు ప్రేక్షకుడు అంగీకరించడం లేదు. ప్రతీ నిర్మాత దర్శకులు తమ చిత్రం గొప్పదిగానే చెబుతారు ప్రచారం చేసుకుంటారు. కానీ.. వీటిని నమ్మే దశలో ప్రేక్షకులు లేరు. ఈ నేపథ్యం నుంచి ఓ రెండు వందల చిత్రాలు ఈ మధ్యకాలంలో ప్రేక్షకుల 'మెప్పు' కోసం విడుదలైనాయి. ఓ పది సినిమాలు కూడా పట్టుమని పది రోజులు ఆడలేదు. ఒకట్రెండు సినిమా వాల్ పోస్టర్స్ మీద మాత్రమే మూడవ వారమనే ప్రింటు చూస్తున్నాము.'సినిమా అనేది కోట్ల మీద వ్యాపారం. కానీ.. మాటల మీద వ్యాపారం కాదు. మరి దానిని అనుకున్న బడ్జెట్‌లో ఎలా పూర్తి చేయాలో, ఎంత నిష్కర్షగా, నిక్కచ్చిగా ఉండాలో నిర్మాత ప్రణాళిక వేసుకోవాలి. మిగిలిన సాంకేతిక నిపుణులకు అతడే మార్గదర్శి' అంటారు కె.వి. రెడ్డి. ఆయన తన చేతిలో ఉన్న స్క్రిప్ట్ తోనే బడ్జెట్ అంకెలను సహితం పేర్కొనే వారని చెప్పేవారు ఉన్నారు. బ్యాండ్ స్క్రిప్ట్ చేతిలో లేకుండా షూటింగ్‌కు వెళ్లేవారు కాదు. ఆనాటి దర్శక నిర్మాతలు, కృష్ణ 'అల్లూరి సీతారామరాజు' చిత్రానికి సహితం రచయిత మహారథి స్క్రిప్ట్, సంభాషణలు వంటి వాటి పట్ల నిబద్ధమైన సంప్రదింపులు జరిపారని ఆయనే చాలా సందర్భాలలో చెప్పారు. పూర్తిస్థాయిలో, కొన్ని వందల మందితో, అడవిలో షూటింగ్ చేసుకున్న ఆ చిత్రం 'బడ్జెట్' అంచనాలను దాటి పోలేదు. ప్రముఖ నటులంతా అందులో ఉన్నారు. ఇందుకు కారణం ఆ చిత్ర నిర్మాతలుగా వ్యవహరించిన ఆది శేషగిరిరావు, హనుమంతరావులేనని అంటారు సూపర్ స్టార్. ఆ చిత్రం ఓ చరిత్ర. ఇది గతం.గత వర్తమానాలు బేరీజు వేసుకుంటే సినిమా నిర్మాణం అనేది 'కొంతమంది' చేతిలోకి వెళ్లిపోయింది. వారు కూడా చిత్ర ఫలితాలు తారుమారైతే 'నష్టపోయిన' సందర్భాలున్నాయి. కానీ.. థియేటర్లు, పంపిణీ, రాజకీయ, సామాజిక, సాంకేతిక సమీకరణాల వలన తక్కువ నష్టాలతో ఒడ్డున పడుతున్నారు. నటీనటుల కాంబినేషన్స్‌లో క్రేజీ ప్రాజెక్టును పట్టాలెక్కించి, పాపులర్ అయిన వారున్నారు. కర్ణుడి చావుకు లక్ష కారణాలు అని చెప్పడంలో ఇటువంటి అంశాలున్నాయి. బడ్జెట్‌ను ఎవరు అదుపు చేస్తారనేది వర్తమాన చిత్ర పరిశ్రమలో మిలియన్ డాలర్ల ప్రశ్న. తారల రేట్లు విపరీతంగా పెంచుకుపోతున్నారు.కానీ.. చిత్రం ఫలితం గల్లంతయితే నిర్మాతలకు కనీసం పెట్టుబడి కూడా రావడం లేదు. అలాగని చిన్న చిత్రాలు తీసే వారికి థియేటర్లు దొరకని స్థితి. ఓ సిండికేట్ వ్యవస్థ నియంత్రత్వమే దీనికి కారణమని ఒక వాదన. నిజానిజాలు పక్కన పెడితే విపరీతమైన ప్రచారం చేస్తున్న హైప్ మొదటి ఆటతోనే 'తుస్సు'మంటున్నది. అంతే రెండో ఆట నుంచి టికెట్లు తెగటం నెమ్మదిస్తుంది. ఇందుకు ఉదాహరణగా ఈ మధ్య కాలంలో విడుదలైన 'కొన్ని' చిత్రాలను చెప్పుకోవచ్చు. నిర్మాతల నష్టాన్ని భర్తీ చేసే నటులు ఇద్దరు, ముగ్గురు అటు తమిళ, ఇటు తెలుగు పరిశ్రమలో ఉన్నారు. వారికి 'నిర్మాతల' సంక్షేమం, జీవితాలు గురించి తెలుసు. వారు కూడా నిర్మాణ రంగంలోనికి దిగి చేయి కాల్చుకోవడం అందరికీ తెలిసిందే.ఓటీటీల ప్రభావం చిత్ర పరిశ్రమ మీద ఎక్కువ అనేది ఎవరూ అంగీకరించవలసినఅంశం. కానీ.. తెరపైన సినిమాని ఇది శాసిస్తుంది. కరోనా సమయంలో దీని విశ్వరూప సందర్శన పరమార్థం అందరికీ అర్థమైంది. దానికి ఎడిక్ట్ అయిపోయారు. 'చిత్రాల విజయాలను శాసిస్తున్నది థియేటర్లలోని పాప్ కార్న్ కూడా'నని దర్శకుడు తేజ చెప్పిన మాటలను కొట్టిపారేయలేం. థియేటర్ యాజమాన్యం, షాపు ఓనరు కలిపి పది రూపాయల పాప్ కార్నును వందకు పెంచేసి, ప్రేక్షకులు జేబుకు చిల్లు పెడుతున్నారు. నలుగురు కుటుంబ సభ్యులతో సినిమా థియేటర్‌కు వెళ్లిన వారికి మినిమం ఇంటర్వల్ ఖర్చు వెయ్యికి పైనే?ఈ పరిస్థితుల్లో స్నేహితులు, కుటుంబాలతో సరదాగా కలిసి సినిమా చూసి అవకాశాలు దాదాపుగా మూసుకుపోయాయనే చెప్పాలి. "తారల పారితోషకాలు ఎందుకు పెరుగుతున్నాయనేది, దాని వలన చిత్ర ఫలితాలు, తదనంతర కాలంలో నిర్మాణం, డిస్ట్రిబ్యూషన్, కార్మికులు, నిర్మాత, దర్శకులు వంటి ఇరవై నాలుగు విభాగాల వారు ఏమవుతారో, వారి భవితవ్యం ఏమిటో కూడా చిత్ర పరిశ్రమకు ఆలోచిస్తున్నట్టు లేదు. చిత్ర సీమలో నిబద్ధత లేదని చాటుకుంటున్నామోననే అపవాదు ఉంద"ని సుందర లాల్ నహతా ఆరున్నర దశాబ్దాల క్రితం చేసిన వ్యాఖ్యానం. వెరసి అటు సాంకేతికత, ఇటు పరిశ్రమ పరమైన 'స్వంత లాభం' వంటివి ప్రేక్షకులపైన భారంగా పడుతున్నాయి. క్రమేపీ సినిమాను పెద్ద తెరపై చూసి ఆనందించే స్థాయిని దూరం చేస్తున్నాయి.ఒకనాడు ఇసుక నేలలో సింగిల్ ప్రాజెక్టుపై 'పాత ఎన్టీవోడు, అక్కినేని వోడు' సినిమాలను చూసే క్రింది వర్గానికి 'ధరల మెట్లు' దిగువ స్థాయికి చేర్చేసాయి. సెల్ ఫోన్‌లో అక్రమంగా చిత్రాన్ని చూసుకునే అవకాశమిస్తున్నాయి. 'సినిమాలోని లాజిక్‌ను పట్టించుకోకుండా సరదాగా మూడు గంటల సినిమా చూడాలనుకునే వాడికి 'మాల్' లోని థియేటర్లు సహకరించే స్థితి లేదు. అందరూ కలిసి ఇంట్లో ఓటీటీలో చూసుకుంటున్నారు. నష్టం లేని పని కుటుంబ సభ్యులంతా ఖర్చు లేకుండా చూస్తున్నారు. ఈ నిర్ణయం సగటు ప్రేక్షకుడు ఎందుకు తీసుకుంటున్నాడు? ఆలోచించేది ఎవరు? వంద సినిమాలకు కనీసం పది సినిమాలైనా పెట్టుబడి వచ్చేటట్టు చేసుకునేది ఎవరు? కోట్లు పెట్టేవాడు కోట్లు లాభం ఆశించడం తప్పు కాదు. కానీ.. వాటిని తెచ్చుకునే పథకం కూడా తెలియాలి. ఆ దిశగా ఆలోచించుకోవాలి.ప్రొడక్షన్ కాస్ట్ పెరిగిందనేది తరచుగా వినపడే మాట. అసలు పోస్ట్ ప్రొడక్షను, ప్రీ ప్రొడక్షన్ సమయాలలో ఎటువంటి కార్యక్రమాలు ఉంటాయి. ఏయే విభాగంలో ఈ రెంటి మధ్య సమన్వయం, అవసరం ఉంటాయో ఎంతమంది క్రొత్త నిర్మాతలకు తెలుసు అనేది సందేహం. ప్రాథమికమైన అవగాహన లేమితో కేవలం 'డబ్బుందనే' కారణంగా 'ఆశ'తో చిత్ర నిర్మాణం కొనసాగించి మధ్యలో చతికిలబడిన వారు, ల్యాబ్‌లలో ప్రింట్లు వదిలేసుకున్నవారు సినిమా చరిత్రలో ఎందరెందరో మరి. 'ఒక్క అవకాశం అని' వెళ్ళి, చివరకు బతుకులో కనీసం 'ఒక్క ఛాన్స్' కూడా లేకుండా పోయినవారు పరిశ్రమలో ఉన్నారు. మురళీమోహన్ లాంటివారు అన్ని విభాగాలపై పట్టు, చిత్ర పరిశ్రమలోని లోగోట్టు తెలిసిన తరువాతనే క్రమశిక్షణతో, ఆర్థికపరమైన పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్లారు. చిత్రాలు తీశారు. విజయవంతమైనారు. నాటి విజయ, భరణి, సురేష్ బాబు మూవీస్, కౌముది, ఎన్.ఎ.టి., అమృత వంటి బ్యానర్లు క్రమశిక్షణతోనే విజయాలకు చిరునామాగా మిగిలాయి. వారు నడిచిన మార్గాలు, పాటించిన నైతిక సూత్రాలు తెలుసుకునే వారేరి?

# బీసీ మహిళలను ఇంకెన్నాళ్లు మీరే పాలిస్తారు

తెలంగాణలో అధికార పార్టీ, బీఆర్ఎస్ ఈ మధ్యనే 115 ఎమ్మెల్యే అభ్యర్థులతో తొలి జాబితా విడుదల చేసింది. బీసీ మహిళలుగా ఎంతో ఆత్రుతగా జాబితా చూశాం. తీరా చూశాక షాకయ్యాం.

60 శాతం బీసీ మహిళలకు ఒక్క టిక్కెట్టూ లేదుఎందుకంటే 60 శాతం జనాభా ఉన్న బీసీ మహిళలకు ఒక్కటంటే ఒక్క ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వలేదు. సీఎం కేసీఆర్ తెలంగాణలో పెద్ద నేతగా ఎదిగారు. స్టార్ లీడరయ్యారు. రాష్ట్రానికి 10 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా ఉన్నారు. అలాంటప్పుడు ఆయన ఏదో ఒక్క నియోజకవర్గంలోనే పోటీ చేస్తే బాగుండేది. ఇంకో టిక్కెట్ బీసీ మహిళలకు ఇచ్చినా సంతోషపడేవాళ్లం. కేసీఆర్ ను మహిళా బంధుగా గుర్తించేవాళ్లం.సీఎంగా రెండు నియోజకవర్గాలు గజ్వేల్, కామారెడ్డి రెండింటి నుంచి ఎన్నికల బరిలో దిగుతున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీరే రెండు స్థానాల్లో పోటీ చేస్తే మిగతా బీసీ కులాలు, సబ్బండ వర్గాల పరిస్థితి ఏమిటో ఆలోచిస్తే బాగుండేది.ప్రస్తుతం రాష్ట్రంలో ఎంతమంది బీసీలకు కేసీఆర్ టిక్కెట్ ఇచ్చారనే విషయం చర్చనీయాంశమైంది. అందులోనూ మహిళలకు ఎన్ని టిక్కెట్లు ఇచ్చారో ఆరా తీస్తే ఒక్కటంటే ఒక్కటీ లేదు. ఇది ఎంత వరకు న్యాయమో మీరే ఆలోచించాలి.

**సామాజికవర్గాల వారీగా బీఆర్ఎస్ టిక్కెట్లు :**

రెడ్డి – 39 టికెట్లు
వెలమ – 12
కమ్మ – 6
ఆర్యావైశ్య – 1
బ్రాహ్మణులకు – 1
మైనారిటీలు – 3
బీసీ – 23
ఎస్సీ – 19
ఎస్టీ – 11

తెలంగాణలో మహిళలకు కేవలం 7 టిక్కెట్లే

తెలంగాణలోని 115 నియోజకవర్గాల్లో అధికార పార్టీ బీఆర్ఎస్ తరఫున 7 మంది మహిళా అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చారు. మహిళా లోకానికి 7 సీట్లు ఇవ్వడాన్ని మేం ఆహ్వానిస్తున్నాం. కానీ మాకు ఇది కాదు కావాల్సింది. బీసీల మహిళలకు ఎన్ని టిక్కెట్లు ఇచ్చారని అడుగుతున్నాం. ఎందుకు ఒక్కటంటే ఒక్క సీటు కూడా ఇవ్వలేదు అని ఆందోళన పడుతున్నాం.

మరోవైపు 115 స్థానాల్లో మహిళలకు 33 శాతం సీట్లు, అంటే 38 సీట్లు కేటాయించాల్సిన బీఆర్ఎస్, కేవలం 7 శాతం సీట్లే కేటాయించడం ఆందోళన కలిగిస్తోంది. రాజ్య స్థానాల్లో మహిళల పాత్ర పెరిగినప్పుడే స్త్రీలపై జరిగే నేరాలను అరికట్టవచ్చు. మరోవైపు సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టించి, వెనుకబడిన ప్రజలను సమాజంతో అనుసంధానించొచ్చు. అప్పుడే బీసీలు బాగుపడతారనేది మా నమ్మకం, విశ్వాసం.

**రెడ్డి మహిళలు :**
సబితా ఇంద్రారెడ్డి – మహేశ్వరం, పద్మా దేవేందర్‌రెడ్డి – మెదక్, గొంగిడి సునీత – ఆలేరు

**ఎస్సీ, ఎస్టీ మహిళలు :**
బానోత్ హరిప్రియ నాయక్ – ఇల్లందు, కోవ లక్ష్మి – ఆసిఫాబాద్, జీ లాస్య నందిత – సికింద్రాబాద్ కంటోన్మెంట్, బడే నాగజ్యోతి – ములుగు టికెట్లు

**బీసీ మహిళలు : జీరో**
మేము ఎవరికీ వ్యతిరేకం కాదు. కానీ జనాభాలో 60 శాతం ఉన్న బీసీ మహిళలకు రావాల్సిన అసెంబ్లీ టిక్కెట్ల వాటాను ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలను బలంగా, గట్టిగా కోరుతున్నాం. లేనిపక్షంలో బీసీలంతా ఏకమై భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడానికి వెనుకాడేది లేదు.

స్వాతంత్రం వచ్చినా, రాజ్యాంగం అమల్లోకి వచ్చినా దాదాపు 7 దశాబ్దాలుగా అన్ని రంగాల్లో వెనుకబడే ఉన్నాం. బీసీ మహిళలకు రాజకీయ సాధికారత చాలా అవసరం. బీసీ మహిళలు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులైతే మా వర్గాల్లో ఉన్న సమస్యలను మేము పరిష్కరించుకోగలుగుతాం. ఫలితంగా బీసీలకూ సమాజిక న్యాయం దక్కుతుందనేది స్పష్టం.



మణిమంజరి సాగర్
తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు
హైదరాబాద్

## పెళ్లిళ్లు అయినా.. వ్రతాలైనా

# శ్రావణ మాసంలో వెండి ఉంటేనే కిక్కు!





పూజలూ పునస్కారాలు, నోములూ వ్రతాలు, పెండ్లిళ్లూ పేరంటాలు%ౌా% శుభకార్యం ఏం పెట్టుకోవాలన్నా శ్రావణానికే ఓటేస్తారు మనవాళ్లు. పసుపు దంపు చప్పుళ్లూ, వాయనాల ముచ్చట్లూ ఈ నెలలోనే వినిపిస్తాయి. ఆయా వేడుకలకు మరింత ఘనంగా మలిచే ఉద్దేశంతో అక్కడ వాడే రోలూ రోకళ్ల నుంచి వాయనాల బుట్టల దాకా వెండితో తయారు చేస్తున్నారు డిజైనర్లు.

పెండ్లి ముచ్చట మొదలయ్యేది పసుపు దంచడంతోనే. హల్దీ ఫంక్షన్‌గా పిలుస్తూ ఇప్పుడు దాన్ని ప్రత్యేకంగా జరుపుతున్నారు. ఈ వేడుకకు మరింత శోభను తెచ్చేలా రోలు, రోకళ్లతోపాటు విసురురాయినీ రజతంతో తీర్చిదిద్దుతున్నారు. పూర్తి వెండి రోళ్లతోపాటు, చెక్కవాటికి వెండి రేకులతో డిజైన్ చేసినవీ ఉంటున్నాయి ఇందులో. స్తోమతను, అవసరాన్ని బట్టి చేయించుకునేలా అరచేతిలో పట్టేంతవాటి నుంచి నిజమైన వస్తువులంత పెద్దవాటి వరకూ రూపొందుతున్నాయి.



**నోముల కోసం..** శ్రావణ మాసం చేసే మంగళగౌరీ నోము, వరలక్ష్మీ వ్రతాలు లాంటివాటిలో తాటాకు బుట్టలో వాయనం పెట్టి ఇచ్చే ఆచారమూ కొన్నిచోట్ల ఉంది. ఇప్పుడు తాటాకు స్థానంలో డిజైనర్లు వెండితోనూ బుట్టల్ని అల్లుతున్నారు. అంతేకాదు, చేట వాయనాల కోసం వెండి చేటలనూ తయారు చేస్తున్నారు. అందులోనూ వెదురు అల్లికను పోలి తయారయ్యేవి కొన్నయితే, చేట లోపల లక్ష్మీదేవి, ఏనుగులు ఉండేవీ, పూలూ తీగల్లాంటి డిజైన్లు ఉన్నవీ మరికొన్ని రకాలు. చేట వాయనంలో పెట్టి ఇచ్చే తాంబూలాలూ, దువ్వెనల్లాంటివీ రజతంతోనే తీరుస్తున్నారు. చేటలను కూడా మన ఇష్టాన్నిబట్టి చిన్నాపెద్దా సైజుల్లో కొనుక్కోవచ్చు. ఇక, వ్రతాల సందర్భంలో పెట్టుకునే కలశాన్ని కూడా అచ్చంగా వెండితోనే చేస్తున్నారు.

ఇంతకుమునుపు ఇందుకోసం అష్టలక్ష్మి చెంబులను వాడేవాళ్లం. ఈ నమూనాలోనూ కొబ్బరికాయ, పూలు, మామిడాకులు కూడా వెండితోనే చేసినవి పూర్ణకలశం రూపంలో దొరుకుతున్నాయి. వీటిలోనూ రాళ్లు, ఎనామిల్ ఉన్నవీ చూడచక్కగా గొలుసులు వేలాడేవీ వస్తున్నాయి. అంతేకాదు, అందమైన డిజైన్లు తీర్చి వాటిమీద బంగారు పోత పోసినవీ ఉంటున్నాయి. ఆయా పేర్లతో వెతికితే వీటిని చేసిపెట్టే ఆన్‌లైన్ జువెలరీ సంస్థలు కనిపిస్తాయి. కాదంటే వెండి, బంగారు షాపుల్లోనూ లభ్యమవుతున్నాయి. మీ అవసరాన్ని బట్టి నచ్చిన వస్తువులకు రజత పతకాన్ని అలంకరించండి మరి!

# ఘనంగా గురుపూజోత్సవం

## ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు







మంథని(ప్రశ్న న్యూస్): సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని కృష్ణవేణి టాలెంట్ ఇ/మీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులచే ఘనంగా సన్మానించబడ్డారు.

ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి జాఫర్ హుస్సేన్,డైరెక్టర్ సుదర్శన్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



# శారద విద్యానికేతన్ స్కూల్లో ఉపాధ్యాయుల దినోత్సవం వేడుకలు





ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ లో శారదా విద్య నికేతన్ స్కూల్లో హెచ్ఎం దత్తు ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా పిల్లలూ పెద్దలూ అందరూ కలిసి కార్యక్రమం గురుపూజోత్సవం ఘనంగా జరుపుకున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు స్కూలు పిల్లలు, పిల్లలే తరగతులు నిర్వహించారు తోటి విద్యార్థులకు టీచర్లు ఎలా బోధన చేస్తారో పిల్లలు.ఉపాధ్యాయులు అలాగే బోధించారు, హెచ్ఎం దత్తు కి ఉపాధ్యాయ బృందం అందరూ కలిసి ఘనంగా శాల్వాతో సత్కరించి వారి కి జ్ఞాపకార్థం బహుమతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియం పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని మండల కేంద్రంలోని యూపీఎస్ ఇ ఉర్దూ మీడియం పాఠశాలలో డా.సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను కాంగ్రెస్ పార్టీ పక్షాన జిల్లా మహిళా కార్యదర్శి అయేషా ఫాతిమా, స్టేట్ మైనారిటీ సెక్రటరీ జమేల్ అహ్మద్, మండల అధ్యక్షులు అబ్దుల్ అలీం, బీసీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గోటికార్ కిషన్, ఖాజా,అంకూస్, శంశీర్, సయ్యద్ ఆరీఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే గాంధీ
- ప్రతి ఒక్కరు కనీస స్వీయ రక్షణ చర్యలు పాటించాలి ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ
- అత్యవసర పరిస్థితి తప్ప ఇంటి నుండి బయటకు రావొద్దు







శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ఎడతెరిపు లేకుండ కురుస్తున్న భారీ వర్షం కారణంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్, ఆల్విన్ కాలనీ ఫేస్ టు, షిరిడీ నగర్ కాలనీలలో జి ఎచ్ ఎమ్ సి అధికారులతో కలిసి స్వయంగా పర్యటించిన ఎమ్మెల్యే గాంధీ ప్రజలకు కలిగే సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతల్లో పర్యటించి పరిశీలించి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ నాలలో కూరుకుపోయిన చెత్త చెదరాం తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమాత్రంగా ఉండలని, భారీ వర్షాల నేపథ్యంలో జీ ఎచ్ ఎమ్ సి ఇంజనీరింగ్,మాన్ సూన్ ఎమర్జెన్సీ టీమ్స్,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది, జలమండలి, సమన్వయంతో పనిచేయాలని ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండలని తదితర సిబ్బందిని ఆదేశించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెల్లకుండా వుండాలని, తగు స్వీయ జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జి ఎచ్ ఎమ్ సి అధికారులు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవికుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాగేశ్వరరావు, రాజబాబు, గోపాల్, నరసింహచారి, రాజు యాదవ్, ప్రసాద్, ఓంప్రకాశ్, శౌరి, మరియుకాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# సిఫెల్ కాలనీలో ఘనంగా టీచర్స్ డే

**ఉపాధ్యాయులను సత్కరించిన అధ్యక్షుడు సుభాష్**









మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) వాతావరణ పరిస్థితుల కారణంగా యాక్టివ్, రిటైర్డ్ టీచర్లందరినీ వారి నివాసంలో సిఫెల్ కాలనీ అధ్యక్షుడు సుభాష్ సత్కరించారు. గత సంవత్సరం గణేష్ చతుర్థి వేడుకల సమయంలో ఉపాధ్యాయ దినోత్సవం చాలా ఘనంగా జరుపుకున్నామన్నారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు సుభాష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులంటే పిల్లలకు వినోదాన్ని పంచి, పిల్లల దృష్టిని ఆకర్షిస్తూ, ప్రతి పిల్లవాడు ఆత్మన్యూనతతో ఆలోచించేలా తీర్చిదిద్దుతారని, మా కాలనీలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవడం గర్వకారణమని అన్నారు.

## అవార్డు రావడం బోధన పట్ల మరింత బాధ్యతను పెంచింది

**వేల్పుల సంగీత ఎస్ జి టి**



మంథని( ప్రశ్న న్యూస్ ) పెద్దపల్లి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడం చాలా సంతోషం.అదే విధంగా ఈ అవార్డు రావడం వృత్తిలో నా బాధ్యతను మరింత పెంచింది.గతంలో నిర్వహించిన జిల్లా స్థాయి టి ఎల్ ఎం మేళా లో రాష్ట్ర స్థాయికి నేను తయారు చేసిన టి ఎల్ ఎం ఎంపిక కావడం జరిగింది.పరిపూర్ణమైన విద్యాభోధనతో మంచి పౌరులను సమాజానికి అందించినప్పుడే ఉపాధ్యాయ వృత్తికి సార్ధకత ఏర్పడుతుంది. వేల్పుల సంగీత ఎస్.జి.టి ప్రాథమికోన్నత పాఠశాల ఉప్పట్ల

# గురువులే దేవుళ్ళు, దేవతలు

## దమ్మన్నపేట్ పాఠశాలలో గురుపూజోత్సవం



దర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండల కేంద్రం లో దమ్మన్నపేట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో హెచ్ఎం శ్రావణిజ్యోతి,సుజాత, చైర్మన్ శ్రీకాంత్ అతుకుల, ఆధ్వర్యంలో గురుపూజోత్సవం జరిపారు. ఈ సందర్భంగా పిల్లలూ ఎంతో ఉత్సాహంగా వారే టీచర్ లై క్లాస్ లో పాఠాలు చెపుతూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతు ఇప్పుడూ టీచర్లు మా కొరకు ఎంతో శ్రమపడుతున్నరో మాకు ఇప్పుడూ అర్థమైంది గురువులు దేవుడి తో సమానం అని అన్నారుసర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయుడి గా పనిచేస్తూ భారత తొలి ఉప రాష్ట్రపతి బాధ్యతలు నిర్వహించరుఆయన పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం జరుపుకుంటూన్నరు పిల్లలే.ఉపాధ్యాయులుగా క్లాస్ లు తిసుకునారు చాల ఆనందముగా గడిపారు.

# మంథని తహసిల్దార్ కు సమ్మె నోటిసు అందజేసిన సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్



మంథని (ప్రశ్న న్యూస్)అంగన్వాడి ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని ఈనెల 11 తేదీ నుండి సిఐటియు, ఏఐటీయూసీ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులు నిరవధిక సమ్మెలోకి వెళ్ళనున్నారు.ఈ నేపథ్యంలో ఈరోజు మంథని తహసిల్దార్ కు సమ్మె నోటీసును అందజేశారు.ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ.అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని గ్రాడ్యూటీ అమలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ పెంపు ఇతర సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా జరిగే సమ్మెలో మంథని ప్రాంతం నుండి అంగన్వాడీలు పాల్గొనాలని అంగన్వాడీల న్యాయ పోరాటానికి ప్రజానీకం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగులు సుగుణ,సునీత,వరుణ,రాజమ్మ,అంగన్వాడీలు పాల్గొన్నారు

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా మంథని ఉపాధ్యాయులు

**ఉపాధ్యాయ దినోత్సవం సందర్బంగా**



మంథని (ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా మంథని మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. ప్రాథమికోన్నత పాఠశాల ఉప్పట్ల లో ఎస్ జి టి గా విధులు నిర్వహిస్తున్న వేల్పుల సంగీత, జి. ప. ఉ. పా బాలికలు మంథని లో ఎల్ పి గా పనిచేస్తున్న వేణుగోపాలస్వామి లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.వీరికి ఉపాధ్యాయ దినోత్సవం సందర్బంగా జిల్లా పరిషద్ చైర్మన్ పుట్ట మధుకర్, పెద్దపల్లి శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ జిల్లా విద్యాధికారి మాధవి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.ఎంపికైన వీరికి పి ఆర్ టి యు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్, మండల విద్యాధికారి దాసరి లక్ష్మి, పి ఆర్ టి యు నాయకులు రఘుబాబు, రమేష్, శ్రీనివాస్, కుమార్, నాగరాజు,ఉమామహేష్, సూర్య ప్రకాష్, శ్రీనివాస్,సంతోష్ కుమార్ లు శుభాకాంక్షలు తెలిపారు.

# లోయర్ మానేరు డ్యామ్ 6 గేట్లు ఎత్తివేత

**లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:పి. నాగభూషణం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్**



మంథని,( ప్రశ్న న్యూస్) లోయర్ మానేరు డ్యామ్ ఎగువ పరివాహక ప్రాంతాలలో, ఉత్తర తెలంగాణాలో అతిభారీ వర్ష సూచన కారణంగా ప్రాజెక్ట్ 6 వరద గేట్లు ఎత్తి, నీటిని దిగువకు వదలడం జరిగింది. రెవిన్యూ, పోలీస్ శాఖ అధికారులు తగు ముందు జాగ్రత్త చర్యలు తీసొకొవలసిందిగా గ్రామాలలో దండోరా వేయించాల్సిందిగా డివిజన్ నెంబర్ 5/ఐ సి - 2 ఎల్ ఎం డి కాలనీ ఈ ఈ,పి. శివకుమార్ సూపరిండెంట్ ఇంజనీర్, నెంబర్ 2, ఎల్లండి కాలనీ, ఏ ఈ వంశీ ఇరిగేషన్ సర్కిల్ విజ్ఞప్తి చేశారు.నదీ పరివాహక ప్రాంతం లోకి పశువులు గాని ,గొర్రెలు మొదలగునవి వెళ్లకుండా అలాగే చేపలు పట్టేవారు, గొర్రెల కాపరులు, రైతులు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. లోయర్ మానేరు జలాశయం దిగువ పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయవలసిందిగా పోలీస్,రెవెన్యూ అధికారులకు ప్రజప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

# గురువులు సామాజిక దార్శనికులు

**: మొక్కల వెంకటయ్య**

**ప్రకృతి ఆశ్రమలో గురుపూజోత్సవ వేడుకలు**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) గురువులు విద్యార్థులకు వెలుగు బాటలు చూపించడమే కాకుండా, నవసమాజ నిర్మాణానికి దార్శనికులుగా ఉన్నారని కొత్తగూడెం మున్సిపల్ గ్రీన్ అంబాసిడర్, పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య అన్నారు. ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో మొక్కల రాజశేఖర్ అధ్యక్షతన మంగళవారం గురుపూజోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటయ్య మాట్లాడుతూ శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు తరాలకు గురువుగా ఉండి, సుమారు 50 వేల మందికి గురుపదేశం చేసిన డాక్టర్. బత్తుల కృష్ణయ్య మార్గంలో ఉపాధ్యాయ, అధ్యాపకవర్గాలు నడవాలని సూచించారు.

ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బత్తుల కృష్ణయ్య, డాక్టర్ ప్రసన్నకుమార్, కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏ. వెంకట్, అథ్లెట్స్ లో అంతర్జాతీయ స్థాయిలో వెలుగులు చాటిన పిఈటి వెంకటలక్ష్మి, వేలాది మందికి తమ సంస్థ ద్వారా రక్తాన్ని దానం చేస్తూ, ప్రాణాలు కాపాడుతున్న ఉపాధ్యాయులు బాలు లను ఘనంగా సన్మానించి, మొక్కలను అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు మొక్కల వెంకటయ్య, కో-ఆర్డినేటర్ సుగుణ రావు, రామవరం పరిరక్షణ సమితి అధ్యక్షులు మొహమ్మద్ ముస్తఫా, ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు మొక్కల రాజశేఖర్, శంకర్, బిక్కులాల్, రత్న తదితరులు పాల్గోన్నారు.

# రికవరి చేసిన మొబైల్స్ ను బాధితులకు అప్పగించిన 1 టౌన్ సీఐ కరుణాకర్





కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) భద్రాద్రి జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం 1టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో మొబైల్ ఫోన్‌లను పోగొట్టుకొన్న ఇద్దరికి 1 టౌన్ సీఐ కరుణాకర్ వారి మొబైల్స్‌ను రికవరీ చేసి అప్పగించారు. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా www.ceir.gov.in వెబ్సైటులోకి లాగిన్ అయిన వారు పోగొట్టుకున్న ఫోన్ ల వివరాలు అప్లోడ్ చేయాగ నూతనంగా అందుబాటులోకి వచ్చిన సిఈఐఆర్ సైట్ ద్వారా మొబైల్స్ ను రికవరీ చేశారు. ఆ ఫోన్ లను 1టౌన్ సీఐ కరుణాకర్ బాధితులు బొమ్మిడి సురేష్, నల్లమోతు బాలకృష్ణ లకు అప్పగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ స్మార్ట్ ఫోన్‌లను పోగొట్టుకున్నట్లయితే వారు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా www.ceir.gov.inవెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని తద్వారా త్వరగా వారి మొబైల్స్ లను పట్టుకోవడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు ఈ సిఈఐఆర్ అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# బీఆర్ఎస్‌లోకి బారీ గా చేరికలు



మంథని( ప్రశ్న న్యూస్ ) బీఆర్ఎస్ పార్టీలోకి చేరికల పర్వం కొనసాగుతోంది. మంథని పట్టణంలోని రాజగృహాలో మంథని పట్టణంలోని ముత్యాలమ్మ వాడ కు చెందిన సుమారు 50 మంది నాయకులు, కార్యకర్తలు యువకులు బీఆర్ఎస్‌లోకి చేరగా బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నట్లు వారు తెలిపారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి, ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని వారు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డపై గులాభీజెండా ఎగురడం, ఖాయమని వారు తెలిపారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

తార్నాక (ప్రశ్న న్యూస్) తార్నాక నారాయణ సి ఓ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిసిపల్ వెంకటేష్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటేశ్ మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతస్థాయికి రావాలంటే ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉంటుందన్నారు. బడి అనే పొలంలో విద్య అనే విత్తనం వేసి అక్షరం అనే నీరు పోసి, చెడు అనే కలుపుతీసి, నీతి అనే ఫలాన్ని అందించేవాడు, జ్ఞానం అనే వెలుగు ఇచ్చావాడు, నిత్య చైతన్య శిల్పి ఉపాధ్యాయుడన్నారు. కాబట్టి విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పినట్లు విని, చదువుకుని గొప్పస్థాయికి రావాలని తెలిపారు. విద్యార్థులు గురువులను పూజించి, సన్మానించి వారి గురుభక్తిని తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపాధ్యాయులకు



ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం బాలపరమేశ్వర్, కో- ఆర్డినేటర్ ఆజాద్, డీన్ శశిధర్, ఎస్ ఎస్ సి ఇన్చార్జ్ సుబ్రమణ్యం, ఏవో జాకీర్ హుస్సేన్, ఉపాధ్యాయిని,



ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మనం ఏ స్థాయిలో వున్న విద్య నేర్పిన గురువును మరవద్దు

**-బండారి లక్ష్మారెడ్డి**



కాప్రా (ప్రశ్న న్యూస్) మనం ఏ స్థాయిలో వున్న విద్య నేర్పిన గురువును మరవద్దు అని ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎస్ ఎస్ రావు నగర్ వెల్ఫేర్ సొసైటీ అటామిక్ ఎనర్జీ సెంటర్ స్కూల్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన టీచర్స్ డే సెలబ్రేషన్స్ లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నేడు ఉపాధ్యాయ దినోత్సవంసమాజానికి ఉత్తమ పౌరులను అందించే ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి అహర్నిశలు శ్రమిస్తున్న గురువులందరికీ మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలగురప్ప,సంధ్య లక్ష్మి, సర్వేరి, ఇందిరా, జాన్ సర్, జయ లక్ష్మి, తమీర,అప్పల చారీలు, గుప్త,జయ శ్రీ,శ్యామల కృష్ణ ,పూర్వ విద్యార్థులు బైరి భాస్కర్ గౌడ్ , రోవేన్ సణ్ ,ప్రవీణ్,అనిల్ , బాల కృష్ణ,విజయ్,వేణు,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తా

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**- నెహ్రూ నగర్ గోపినగర్ గణేష్ కట**

**ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కార్పొరేటర్**

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ గణేష్ కట్ట పరిసర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. మంగళవారం పలు ప్రాంతాలు పర్యటించి ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను నేరుగా బస్తీవాసులను కలుసుకొని స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు తమ బస్తీలో డ్రైనేజీ, తాగునీటి పైపులైన్ నిర్మాణాలు చేపట్టాలని స్థానికులు కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శేరిలింగంల్లి డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో దాదాపుగా సిసి రోడ్లు పూర్తవ్వగా మిగిలిన కొన్ని చోట్ల నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు డ్రైనేజీ, తాగునీటి పైపులైప్ ఏర్పాటు సాధ్యా సాధ్యాలను పరిశీలించి వెంటనే కొత్త పైపులైన్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. బస్తీల్లో పారిశుధ్యం,



వీధి దీపాల నిర్వహణను గాడిలో పెట్టాలని ఆ విభాగాల అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బస్తీలు, కాలనీల్లో విస్తృతంగా పాదయాత్రలు చేపడుతున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. నెహ్రూనగర్ కాలనీలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నెహ్రూనగర్ లోతట్టు ప్రాంతాలను కార్పొరేటర్ సంబంధిత జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అప్రమత్తంగా ఉండి, ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ



కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, కేఎన్ రాములు, అశోక్, నెహ్రూనగర్ కాలనీ బస్తీ అధ్యక్షులు షేక్ గఫర్, రమేష్, ప్రవీణ్, గురు సాబ్, రఫీక్, శశి, ఫక్రుద్దీన్, పాషా, చాంద్, సాయిరాజ్, రవి, రాజు, నర్సింలు, దస్తు, రవి, నాని, రఫీ, రాజేందర్, భార్గవ్, కనకేష్, సరసమ్మ, నర్సింహా, సత్యనారాయణ, దేవిప్రసాద్, నవీన్, నిరూప, దివ్య, శాంతమ్మ, శాంతి, స్వరూప, ఎలమ్మ, కమలమ్మ, జయంతి, దేవి, రాణి, వసంత తదితరులు పాల్గొన్నారు.

# జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుడే కీలకం

**సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం**

**-ఓజిలి ఎంపిడిఓ రజనీకాంత్**



ఓజిలి (ప్రశ్న న్యూస్ ) సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలక మైనదని ఓజిలి ఎంపిడిఓ రజనీకాంత్అన్నారు. మంగళవారం ఓజిలి మండలంలోని విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఆ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్ తరగతి గదుల్లో రూపుదిద్దుకుం టుందని అందుకు ఉపాధ్యాయులే ముఖ్యుల న్నారు. ఉపాధ్యాయులు జాతీ నిర్దేశకులని కొనియాడారు. ఉపాధ్యాయులు విధి నిర్వహణ లో అంకిత భావంతో పనిచేస్తే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఉత్తమ సేవలందించిన ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడమే నిదర్శనమన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలంటే చదువు చెప్పిన ఉపాధ్యాయులే వారికి మార్గనిర్దేశం చేయాలన్నారు. భారతీయ సమాజం జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత అక్షరాలుదిద్దించిన గురువుకే పూజిస్తామన్నారు. గురువును సాక్షాత్తూ దేవుడితో సమానంగా పూజిస్తామంటే గురువుకున్న ప్రాధాన్యత గుర్తించాలన్నారు. నేటి బాలలే. రేపటి పౌరులు. ఆ పౌరులను బాధ్యతాయుత వ్యక్తులుగా. బంగారు భవిష్యత్తుకు మార్గనిర్దేశకులుగా. ప్రగతి రథ సారథులుగా నిలిపేవారే ఉపాధ్యాయులన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైందని, పిల్లలలో ఉన్న సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహిస్తే ఉపాధ్యాయులకు సమాజంలో ప్రత్యేక స్థానం లభిస్తుందని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్రం లభించే సమయంలో అక్షరాస్యత శాతం చాలా తక్కువగా ఉండేదని, ప్రస్తుత భారతదేశం సాధించిన ప్రగతిలో అత్యంత ముఖ్యమైన పాత్ర ఉపాధ్యాయులు వహించారని ఎంపీడీవో పేర్కొన్నారు. ప్రపంచంలోనే మేధావుల జాబితాలో భారతీయులు అగ్రగామిగా ఉండటానికి ఉపాధ్యాయులు చేసిన కృషి ప్రశంసనీయమని కొనియాడారు.

# ట్రాన్స్ జెండర్స్ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా**

జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) ఓటు హక్కు వినియోగించుకునేందుకు ట్రాన్స్ జెండర్స్ ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మనకోసం మన భవిష్యత్తు కోసం నిజమైన నాయకుడిని ఎన్నుకోవాలంటే ఓటు హక్కు నమోదు తో పాటు ఆ హక్కును వినియోగించుకోవడం తప్పనిసరి అని కలెక్టర్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ ఓటు అవగాహన కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ట్రాన్స్ జెండర్స్ కు ఓటర్ అవగాహన కల్పించి ఓటు హక్కు లేని వారికి ఓటు నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్ తో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఓటు ప్రక్రియలో పురుషులు మహిళతో పాటు మూడవ జెండర్ కింద నమోదుకు అవకాశం కల్పించడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలోని ట్రాన్స్ జెండర్స్ అందరూ ఓటు నమోదు, వివరాలు మార్పు కై దరఖాస్తు చేసుకుని ఎన్నికలలో ఓటు హక్కు



వినియోగించుకోవాలని సూచించారు. ట్రాంజెండర్ల ప్రతినిధులు నిహారిక, ప్రశాంతి లను ఓటర్ అవగాహన కార్యక్రమాల విస్తరణకు ప్రచార కార్యకర్తలుగా ఎంపికయ్యారు. ట్రాన్స్ జెండర్లలను గుర్తించి ఓటరు నమోదు లో అవకాశం కల్పించిన కల్పించినందుకు భారత ఎన్నికల సంఘం కు, జిల్లా కలెక్టర్ ట్రాన్స్ జెండర్లు కృతజ్ఞతలు తెలిపారు. ట్రాన్స్ జెండర్స్ కలెక్టరేట్ కార్యాలయంలో క్యాంటీన్ ఏర్పాటు చేసుకుంటామని, రేషన్




కార్డ్స్ మంజూరు చేయాలని, మహిళా సంఘాల ఏర్పాటుకు అవకాశం కల్పించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి మరియు ఈడి ఎస్సీ కార్పొరేషన్ లక్ష్మీనారాయణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నరేష్, జిల్లా సంక్షేమ అధికారి నరేష్ , మెప్మా శ్రీనివాస్ గౌడ్ ఫీల్డ్ ,ఆఫీసర్ కొండయ్య సీనియర్ అసిస్టెంట్ చంద్రమోహన్ , మహిళ శిక్షణ కోఆర్డినేటర్ నవ్య, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు

# ముగిసిన షటిల్ క్రీడా పోటీలు

నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) గూడూరు పట్టణంలోని హెచ్డీ ఎరీనా ఇండోర్ స్టేడియంలో ది యంగ్ గూడూర్ షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న షటిల్ బాడ్మింటన్ క్రీడా పోటీలు మంగళవారంతో ముగిశాయి. హోరాహోరీగా సాగిన మెన్స్ డబుల్స్ పోటీలలో గూడూరుకు చెందిన దీపు-సునీల్ జట్టు విజేతగా నిలిచింది. అలాగే రన్నర్స్ గా కోటకు చెందిన మనోజ్, సన్ని జట్టు కైవసం చేసుకుంది. అలాగే తృతీయ స్థానంలో గూడూరుకు చెందిన ఖలీద్, చైతన్య జట్టు నిలిచింది. అలాగే అండర్ 15 బాలికల విభాగంలో జెడ్పీ స్కూల్ కు చెందిన పద్మశ్రీ, ఆర్తి జట్టు విన్నర్స్ కప్ సాధించగా, రన్నర్స్ గా అదే స్కూల్ కు చెందిన నయీమా, పద్మశ్రీ జట్టు నిలిచింది. తృతీయ స్థానాన్ని శ్రీచైతన్య స్కూల్ రేష్మి, హర్షితలు దక్కించుకున్నారు. అలాగే అండర్ 15 బాలుర విభాగంలో విన్నర్స్ గా జెడ్పీ బాయ్స్, ప్రాస్పరో స్కూల్ ఆఖిల్, షేక్ సాధిక్ నాయబ్ సాధించగా, రన్నర్స్ గా ఎల్ఏపీ స్కూల్ సాయి, షోయబ్ నిలిచారు. అండర్ 13 బాలికల విభాగంలో



విన్నర్స్, రన్నర్స్ గా జెడ్పీ స్కూల్ విద్యార్థులు సాధించగా తృతీయ స్థానాన్ని జెడ్పీ బాయ్స్ స్కూల్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. అనంతరం మెన్స్ డబుల్స్ విజేతలకు, ఇతర అన్ని విభాగాల క్రీడాకారులకు షీల్డులు, మెమెంటోలతోపాటు నగదు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వైజీఎస్బీఏ



అధ్యక్షులు షేక్. జమాలుల్లా మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి పోటీలను విజయవంతం చేసేందుకు సహకరించిన దాతలందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైజీఎస్బీఏ సభ్యులు గాధంశెట్టి గిరిబాబు, అబ్దుల్ కలాం, కోదండపాణి, రమేష్, శశి రెడ్డి, దీపు, హర్ష, మురళి, మల్లి, సాధిక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సమాజానికి వెన్నెముక

**- ఓజిలి తాసిల్దార్ శివరామ సుబ్బయ్య**



ఓజిలి (ప్రశ్న న్యూస్) ఉపాధ్యాయుడు సమాజానికి వెన్నెముక అని ఉపాధ్యాయులు లేరేపటి తరానికి దిక్సూచిఓజిలి తాసిల్దార్ శివరామ సుబ్బయ్య అన్నారు. మంగళవారం ఓజిలి విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఆ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థి విద్యార్థులకు చదువు నేర్పి ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఆయన మాట్లాడుతూ రేపటి సమాజాన్ని ఒక క్రమ పద్ధతిలో ఉంచగలిగిన శక్తి ఉపాధ్యాయుడికి మాత్రమే ఉంటుందన్నారు.

ప్రతి విద్యార్థి రేపటి తరానికి ప్రతినిధి అనే సత్యాన్ని ఉపాధ్యాయులు మరువకూడదని చెప్పారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి చక్కని మార్గం వేసే బాధ్యత ఉపాధ్యాయునిదే అని వివరించారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రి రోజా,కలెక్టరు వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడు గా అవార్డు అందుకుంటున్న

**- ప్రధానోపాధ్యాయులు. ఈగ బాలయ్య**

**ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు**

ఓజిలి( ప్రశ్న న్యూస్) ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఓజిలి మండలం కురుగొండ గ్రామంలో ఎస్సీజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఈగ బాలయ్య మంగళవారం క్రీడా శాఖ మంత్రి రోజా, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం తిరుపతి లో జరిగిన కార్యక్రమంలో అవార్డును ఈగ బాలయ్య అందుకోవడంతో మండల విద్యాశాఖ అధికారిని శైలజ, విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, ప్రముఖులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో పాటు ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.



# తెలంగాణ బీజేపీలో టికెట్ రేస్

అప్పటివరకూ వెయ్యికి పైగా అప్లికేషన్లు వస్తాయని పార్టీ అధిష్టానం అంచనా వేస్తోంది. రవి ప్రసాద్గౌడ్ నుంచి తొలి దరఖాస్తు వచ్చింది. సికింద్రాబాద్ అసెంబ్లీ స్థానానికి ఆయన దరఖాస్తు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి సామ రంగారెడ్డి, వేములవాడ నుంచి తుల ఉమ, భద్రాచలం నుంచి మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి దరఖాస్తు చేశారు. అప్లికేషన్ ఫీజు లేకపోవడంతో సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ఏకంగా మహేశ్వరం, ఎల్బీనగర్, మునుగోడుతో పాటు సనత్నగర్ నియోజకవర్గాలు (4 సీట్లకు) దరఖాస్తు చేసుకున్నారు.

### తొలి జాబితా ఎప్పుడంటే

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకుగానూ బీజేపీ తొలి అభ్యర్థుల జాబితాను సెప్టెంబరు 17 తరువాత ప్రకటించేలా కనిపిస్తోంది. ఎలాంటి విభేదాలు, రెండో ఆప్షన్ లేని 35 నుంచి 40 నియోజకవర్గాల అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేయనుందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు కాంగ్రెస్ సైతం ఒక్క జాబితా కూడా విడుదల చేయలేదు. హస్తం పార్టీ తొలి జాబితా తరువాత బీజేపీ రెండో విడత అభ్యర్థుల జాబితాను విడుదల చేసే ఛాన్స్ ఉంది. పరిస్థితులను అనుగుణంగా మూడు, లేదా నాలుగు దఫాలుగా అభ్యర్థుల జాబితాను బీజేపీ విడుదల చేయాలని ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. టికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను జిల్లా, రాష్ట్ర, కేంద్ర పార్టీ స్థాయిలో మూడు దశలో నియోజకవర్గాలవారీగా పరిశీలించనున్నారు. నియోజకవర్గం నుంచి ముగ్గురు పేర్లను ఫైనల్ చేయగా.. చివరగా అధిష్టానం అభ్యర్థి పేరును ప్రకటించనుంది.

# ‘భారత్’గా మారనున్న ఇండియా.?

ముద్రించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇదే సమయంలో ‘ప్రజాస్వామ్యానికి భారత్ అమ్మ’ అనే టైటిల్‌తో జీ20 బుక్‌లెట్‌లను ముద్రించి విదేశీ ప్రతినిధులకు అందజేసింది. ‘భారత్ అంటే భారతదేశ పరిపాలనలో ప్రజల సమ్మతి తీసుకోవడం అనేది చరిత్రలో ముందు నుంచి భాగంగా ఉంది’ అని పేర్కొంది.ఇదే సమయంలో సెప్టెంబరు 18 నుంచి 22 మధ్య ఐదు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను నిర్వహించనున్నారు. అయితే ఈ సమావేశాల అజెండా ఏంటనేది ఇంత వరకు వెల్లడి కాలేదు. ఈ నేపథ్యంలో ఇండియా పేరును భారత్ గా మార్చేందుకే ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నారనే చర్చ కూడా జరుగుతోంది. అటు, విపక్షకూటమి ‘ఇండియా’ అనే పేరు పెట్టుకుంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష కూటమిపై బీజేపీ విమర్శలు గుప్పించింది. దేశం పేరు ఎలా పెట్టుకుంటారంటూ బీజేపీ నేతలు మండిపడ్డారు. ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్రపతి భవన్ ఆహ్వాన పత్రిక పెను దుమారానికి దారి తీసింది. బీజేపీ నేతలు దీనిపై ట్వీట్ చేయడంతో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశం పేరును భారత్‌గా మార్చే యోచనలో కేంద్రం ఉందని ఆయన ట్విట్టర్‌లో ఆరోపించారు. కాబట్టి ఆ వార్త నిజమే. రాష్ట్రపతి భవన్‌లో సెప్టెంబరు 9న జరిగే జీ20 విందుకు ఆహ్వాన పత్రికల్లో ‘ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా’కు బదులు ‘ప్రెసిడెంట్ ఆఫ్ భారత్’అని ముద్రించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 1లో ‘ఇండియా – అది భారత్’ అని ఉంటుంది. కానీ ఇప్పుడు మోదీ సర్కార్ వల్ల దీన్ని ‘భారత్, అది ఇండియా, రాష్ట్రాల సమాఖ్య’ అని చదవాలి. ఇది రాష్ట్రాల సమాఖ్యపైనా జరుగుతోన్న దాడి’ అని ఆయన ట్వీట్ చేశారు.

# కోట్లు కురిపిస్తున్న లిక్కర్ కిక్కు

వస్తున్న ఆదాయం రూ.30 వేల కోట్ల మార్కు దాటుతూ వస్తోంది. కాగా ఈసారి రూ.40 వేల కోట్లకు చేరే అవకాశం కూడా ఉంది. ఉండని అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న వైన్సులు, బార్లతో పాటు కొత్తవి ఏర్పాటు చేయటంతో పాటు గ్రామాల్లో బెల్ట్ షాపులను చూసి చూడనట్లు వదిలేయటం, అధికారులకు టార్గెట్లు పెట్టి మరీ అమ్మించడం, మద్యం ధరలు పెంచడంతో సర్కారుకు ఆదాయం వెల్లువలా వస్తోంది. గత ఏడు సంవత్సరాల్లో వచ్చిన ఆదాయంతో పోలిస్తే ఈ రెండేళ్లలో సుమారు రెండింతలు పెరిగింది. అది మూడింతలు కూడా అయ్యే అవకాశాలు కూడా ఉన్నాయంటున్నారు.తెలంగాణ వ్యాప్తంగా 2,620 మద్యం షాపులతో పాటు వెయ్యికి పైగా బార్లు, క్లబ్బులు, టూరిజం హోటళ్లు ఉన్నాయి. వాటిల్లో మద్యం అమ్మకాలు ఏడేళ్లలో రెట్టింపయ్యాయి. ఆదాయం మూడింతలైందని లెక్కలు చెప్తున్నాయి. 2016- 17 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలో రూ.14,184 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. సర్కారుకు కూడా అదే స్థాయిలో ఆదాయమూ వచ్చింది. 2.72 కోట్ల ఐఎంఎల్ లిక్కర్ కేస్లు, 3.36 కోట్ల బీర్ కేస్లు అమ్ముడవ్వగా గతేడాది 3.51 కోట్ల లిక్కర్ కేసులు, 4.78 కోట్ల బీర్ కేసులు అమ్మగా రూ. 35 వేల కోట్ల ఆదాయం వచ్చింది. ప్రస్తుత రాష్ట్రంలో రోజుకు సుమారుగా రూ.110 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు అధికారులు చెప్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేవలం ఐదు నెలల్లోనే రూ.15,346 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి.అందులోనూ ఆగస్టు నెలలోనే తెలంగాణ సర్కారుకు ఎక్సైజ్ శాఖ ద్వారా రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చిందంటున్నారు అధికారులు. ఒకే నెలలో ఎక్కువ రాబడి వచ్చిన నెలగా ఆగస్టు నిలిచిందంటున్నారు. ఒక్క ఆగస్టు నెలలోనే రూ.3 వేల కోట్ల విలువైన మద్యం డిపోల నుంచి సరఫరా జరిగింది. మద్యం దరఖాస్తుల టెండర్లు, వైన్షాపులు దక్కించుకున్నోళ్లు కట్టిన ఫస్ట్ ఇన్స్టాల్మెంట్ కలిపి అంటే రూ.3 వేల కోట్లు వచ్చింది. ఇలా ఒక్క నెలలోనే రూ.6 వేల కోట్లు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలో మరికొన్ని కొత్త వైన్స్, బార్లకు తెలంగాణ సర్కారు అనుమతులు ఇస్తోంది. ఏడాదిన్నర కింద కొత్తగా మరో 404 వైన్సులకు తెలంగాణ ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది. అంతకుముందే కొత్తగా 159 బార్లను నడిపేందుకు లైసెన్సు మంజూరు చేసింది. మద్యం దుకాణాల వేలం కూడా పెంచింది. దీంతో.. ప్రభుత్వానికి ఆదాయం కూడా గట్టిగానే పెరిగింది.

# టీచర్స్ డే వేళ టీచర్లకు జీతాల్లేవు

తరగతి గది నుంచే విద్యార్థులకు ప్రపంచాన్ని పరిచయం చేస్తారని చెప్పారు. తమ శిష్యులను మంచి పౌరులుగా తీర్చిదిద్ది, దేశ పురోగతిలో తమ వంతు పాత్రను మరింత సమర్థంగా పోషించాలని పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

అయితే ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారి పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాలకులు, ఉన్నతాధికారులు అనుసరిస్తున్న వైఖరి సరిగా లేదని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ చర్యలు ఉపాధ్యాయ వర్గంపై కక్ష సాధింపు ధోరణికి నిదర్శనంగా ఉంటున్నాయని పవన్ మండిపడ్డారు. రాష్ట్ర సర్కారు టీచర్లకు బోధనేతర విధులు అప్పగించి వారిని ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. నాడు-నేడు పనుల్లో అధికార పార్టీ నేతలు చేసే తప్పులకు ప్రధానోపాధ్యాయులను బలి చేస్తున్నారని పవన్ కల్యాణ్ ఆరోపణలు చేశారు.

టీచర్లకు సరైన సమయంలో జీతాలు కూడా చెల్లించలేని దుస్థితిలో రాష్ట్ర రాష్ట్ర ఉందని జనసేన అధినేత ఎద్దేవా చేశారు. పదోన్నతులు పొందిన, ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన సుమారు 30 వేల మంది ఉపాధ్యాయులకు కొన్ని నెలలుగా జీతాలు రావడం లేదని చెప్పారు. ఉపాధ్యాయ దినోత్సవం చేసుకునే ఈ సమయంలో కూడా రాష్ట్రంలో ఏ ఉపాధ్యాయుడికీ ఇంకా జీతం చెల్లించకపోవడాన్ని పవన్ కల్యాణ్ తప్పుబట్టారు. ఏపీ రాష్ట్ర సర్కారు టీచర్లపై ఎలాంటి వైఖరి అవలంబిస్తోందో దీంతోనే అర్థం అవుతోందని అన్నారు. రాబోయే రోజుల్లో జనసేన ప్రభుత్వం కచ్చితంగా బోధన వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరి గౌరవ మర్యాదలను కాపాడుతుందని చెప్పారు.

# ఔర్ ఏక్ బార్.. కేసీఆర్ సర్కార్

తిరుగుండదని బీఆర్ఎస్ మరోసారి ప్రభంజనం సృష్టించటం పక్కా అని ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ జోస్యం చెప్పారు. ఓ జాతీయ మీడియాకు ప్రశాంత్ కిశోర్ ఓ ఇంటర్వ్యూ ఇవ్వగా అందులో వచ్చే ఎన్నికలపై తన అభిప్రాయాలను చెప్పుకొచ్చారు. రాజస్థాన్‌లో కాంగ్రెస్, మధ్యప్రదేశ్‌లో బీజేపీ, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ విజయం అధికారం చేపట్టనున్నాయని తెలపగా తెలంగాణలో మళ్లీ కొలువుదీరేది బీఆర్ఎస్ సర్కారేనని జోస్యం చెప్పారు. 2012 నుంచి ఇప్పటివరకూ ప్రశాంత్ కిశోర్ అంచనా వేసిన అన్ని ఎన్నికల్లో ఒకటి రెండు చోట్ల తప్ప దాదాపు ఆయన చెప్పిన పార్టీలే విజయం సాధించాయి.

ఇప్పుడు ప్రశాంత్ కిశోర్ వెలిబుచ్చిన అంచనా ప్రకారం కేసీఆర్ సర్కార్ హ్యాట్రిక్ కొట్టటం ఖాయమే అన్నట్టుగా తెలుస్తోంది.అయితే ఇందుకు తగ్గట్టుగానే గులాబీ బాస్ కేసీఆర్ పావులు కదుపుతున్నట్టు తెలుస్తోంది. విపక్షాలన్నింటి కంటే ముందుగానే అభ్యర్థుల జాబితాను ప్రకటించిన కేసీఆర్ దాదాపు సిట్టింగులకే మళ్లీ ఛాన్స్ ఇచ్చారు. దీంతో ప్రతిపక్షాలు కూడా తమతమ అభ్యర్థులను ప్రకటించే పనిలో నిమగ్నమయ్యాయి. కాగా ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రజలతో మమేకమవుతూ మచ్చిక చేసుకుటున్నారు కూడా. అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్‌కే అవకాశం ఇవ్వాలంటూ ముందుకెళ్తున్నారు. ఇక ఇప్పుడే ఇలా ఉందంటే ఇక ఎన్నికలు దగ్గపడుతున్నా కొద్ది కేసీఆర్ ఎలాంటి వ్యూహాలు పన్నుతారనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు దేశ రాజకీయాలపై కూడా పీకే కీలక వ్యాఖ్యలు చేశారు. విపక్ష ఇండియా కూటమిని ముందుకు నడిపే సరైన నాయకుడు లేడని, రాహుల్‌కు ఆ సామర్థ్యం లేదంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు ప్రశాంత్ కిశోర్. విద్యార్థులు పరీక్షల ముందు అరగంటసేపు పుస్తకం పట్టినట్టు ఎన్నికలు సమీపిస్తున్న వేళ కూటమి కట్టారన్నారు. తాను భవిష్యత్తులో ఏ పార్టీకి ఎన్నికల సమన్వయకర్తగా పనిచేయబోనని, తాను ఆ పని మానేశానంటూ కుండ బద్దలుకొట్టారు. తన దృష్టి అంతా తన సొంత రాష్ట్రం బీహార్ అభివృద్ధిపైనే ఉందని చెప్పుకొచ్చారు. తాను బీహార్‌లో సరైన వ్యవస్థను ఏర్పాటు చేస్తానని అక్కడి ప్రజల కోసమే పనిచేస్తానంటూ స్పష్టం చేశారు.

# భాగ్యనగరంలో భారీ వర్షం

మూసి వరద నేపథ్యంలో దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని అధికారులు సూచించారు. కాగా మంగళవారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షాలకు హైదరాబాద్ అల్లకల్లోలంగా మారింది. డ్రైనేజీలు పొంగిపొర్లడంతో రోడ్లన్నీ వరద కాలువలుగా మారాయి. చాలా ప్రాంతాల్లో మోకాలి లోతు వరకు వర్షపు నీరు చేరింది. ఈ నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప నగరవాసులు బయటకు రావొద్దని జీహెచ్ఎంసీ అధికారులు విజ్ఞప్తి చేశారు. నగరంలోని పలు ప్రాంతాలు నీట మునగడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కారణంగా చాలా చోట్ల వాహనాలు కొట్టుకుపోయాయి. ప్రధాన రోడ్లపైకి చేరిన వరద నీటిలో బైక్ లు, కార్లు ఇరుక్కుపోయి వాహనదారులు అవస్థలు పడుతున్నారు. మూసాపేట మెట్రో స్టేషన్ కింద వరద నీరు భారీగా నిలిచిపోయింది.

దీంతో కూకట్ పల్లి వైపు వెళ్లే వాహనాలు, అక్కడి నుంచి ఎర్రగడ్డ వైపు వచ్చే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. అరంఘర్ జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సులు వరదలో చిక్కుకున్నాయి. దీంతో జీహెచ్ ఎంసీ, డీఆర్ ఎఫ్ , ట్రాఫిక్ పోలీసులు అతి కష్టం మీద వారిని బయటకు తీశారు. బుధవారం వరకు భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించిన నేపథ్యంలో నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కోరారు. ఏదైనా సహాయం కోసం జిహెచ్ఎంసి హెల్ప్‌లైన్ నంబర్ 040-21111111, డయల్ 100, 9000113667కు కాల్ చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.

హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి పరిసర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. దక్షిణ ఒడిశా-ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరాల్లో ఉత్తర వాయవ్య, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో అల్పపీడనం ఏర్పడిందని ఐఎండీ తెలిపింది. గంటకు 10-12 కిలోమీటర్ల వేగంతో ఉపరితల గాలులు వీచే అవకాశం ఉండటంతో మంగళవారం నగరానికి ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ చేసింది.

# ఇలా ఇంకెన్ని సార్లు.?

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటికే పలుమార్లు జరిగిన విచారణ సమయంలో కూడా క్రాస్ ఎగ్జామినేషన్‌కు బండి తరఫు న్యాయవాది గడువు కోరారు. కాగా.. ఇప్పుడు బండి సంజయ్ అమెరికా పర్యటనలో ఉన్న నేపథ్యంలో మరోసారి గడువు ఇవ్వాలని కోరటంతో ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఎన్నికలకు సంబంధించి పిటిషన్లు ఆరు నెలల్లో తేల్చాల్సి ఉన్న నేపథ్యంలో ఈ పిటిషన్ విచారణను ముగిస్తామంటూ తెలంగాణ ఉన్నత న్యాయస్థానం హెచ్చరించింది. కాగా ఈ నెల 12న బండి సంజయ్ కచ్చితంగా హాజరవుతారని ధర్మాసనాన్ని న్యాయవాది అభ్యర్థించారు. న్యాయవాది అభ్యర్థనను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం బండి సంజయ్ క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరుకావాలంటే సైనిక సంక్షేమ నిధికి రూ. 50 వేలు చెల్లించాలని ఆదేశించింది.

# వైఎస్ఆర్‌సీపీ ఎన్నికల ప్రణాళిక దారితప్పిందా.?

బొగ్గు నిల్వలు అడుగంటాయి. నిబంధనల ప్రకారం 15 రోజులకు సరిపడ బొగ్గు అంటే ఉండాలి. కానీ రెండు, మూడు రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు కూడా అందుబాటులో లేవు. బహిరంగ మార్కెట్‌లో కొనాలన్నా దొరకని పరిస్థితి. దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ పెరిగింది. దీంతో కోతలు అనివార్యమయ్యాయి. ప్రజాగ్రహాన్ని చూడాల్సి వస్తోంది.

### పెరుగుతున్న ఆర్థిక సమస్యలు

ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన తర్వాత ఆరోనెల ప్రారంభం నడుస్తోంది. కానీ డబ్బులు లేకపోవడంతో జీతాలు, పెన్షన్లు సమయానికి ఇవ్వలేకపోయారు. కాపునేస్తం పథకానికి బటన్ నొక్కడానికి ఏర్పాట్లు చేసినా నొక్కలేకపోయారు.
దీనికి కారణం నిధుల సమస్యే. సంవత్సరంలో దాదాపుగా 11 నెలలు ప్రభుత్వం రిజర్వ్ బ్యాంక్ దగ్గర ఓడీలోనే ఉంటోంది. ఎలాగోలా అప్పులు తెచ్చుకుని గట్టెక్కుతోంది. ఈ అప్పుల సంగతి పక్కన పెట్టినా సమయానికి బటన్ నొక్కుతున్నా అని సీఎం జగన్ నమ్మకంగా చెప్పేవారు. అయితే ఇప్పుడు ఆ బటన్ టైమింగ్ మిస్సవుతోంది. కొన్ని సార్లు బటన్లు నొక్కినా నగదు జమ కావడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ఎన్నికలకు ముందు ఇలాంటి పరిస్థితి లబ్దిదారుల్లో అనుమానాలను కలిగిస్తాయి. ఇది ప్రభుత్వానికి ఇబ్బందికరమే

### అధికార వ్యతిరేకత పెరగకుండా జాగ్రత్తలు తీసుకోలేకపోతున్నారా.?

అధికారంలో ఉండే ప్రతీ ప్రభుత్వానికి అధికార వ్యతిరేకత అన్న ఓ సమస్య ఉంటుంది. దాన్ని వీలైనంత వరకూ తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి. ప్రభుత్వం సంక్షేమ పథకాల మీద ఎక్కువ దృష్టి పెట్టి అవే ఓట్లు తెచ్చి పెడుతుందని అనుకుంటున్నప్పుడు వాటి విషయంలో మరింత పకడ్బందీగా వ్యవహరించాల్సి ఉంటుంది. కానీ అపరిమిత అప్పులు ఆర్థిక నిర్వహణ కారణంగా ఆ పథాకల విషయంలోనూ ప్రజల్లో అనుమానాలు కలిగేలా చేసుకుంటున్నారు. అందుకే వైసీపీ ఎన్నికలకు సన్నద్ధత అంత పకడ్బందీగా లేదన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో ఎక్కువగా వినిపిస్తోంది. అయితే ఇంకా సమయం మించిపోలేదు. తమ సామర్థ్యాన్ని ప్రజలకు చూపించి వారి సమస్యలను దూరం చేయడానికి అవకాశం ఉంది. కానీ అది అంత సులువు కాదని భావించవచ్చు.

# చంద్రబాబు డబుల్ స్కాం.?

కుంభకోణంతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్కాంకు సంబంధం ఉన్నట్లు గుర్తించారు. ఈ రెండింటి మూలాలు కూడా ఒకే చోట ఉన్నాయనే నిర్ధారణకు వచ్చారు. స్కిల్ డెవలప్మెంట్ కుంభకోణం- ఐటీ స్కాంలో ఒకే వ్యక్తులు ఉన్నారనే విషయం దర్యాప్తులో తేలింది. దీనితో ఏపీ సీఐడీ అధికారులు తాజాగా మనోజ్ వాసుదేవ్ పార్థసాని, యోగేష్ గుప్తాకు నోటీసులు జారీ చేశారు. ఆదాయపు పన్ను శాఖ అధికారులు చంద్రబాబుకు నోటీసులు జారీ చేసిన కేసులో మనోజ్ వాసుదేవ్ పార్థసాని, స్కిల్ డెవలప్మెంట్ కుంభకోణంలో యోగేష్ గుప్తాల ప్రమేయం ఉన్నట్లు తేలిన నేపథ్యంలో వారిద్దరికీ నోటీసులు ఇచ్చారు. ఇద్దరినీ కలిపి విచారించనున్నారు.

# 47 పార్టీలకు కవిత లేఖ

ఇవ్వాలని కోరుతూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతోపాటు 47 రాజకీయ పార్టీల అధ్యక్షులకు లేఖ రాశారు కవిత. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం మద్దతు పలకాలని కోరారు. మహిళా బిల్లు చారిత్రక అవసరమని, చట్టసభల్లో సరిపడా మహిళల ప్రాతినిధ్యం ఉంటేనే దేశం పురోగమిస్తుందని లేఖలో ఆమె అభిప్రాయపడ్డారు. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో 33 శాతం సీట్లను మహిళలకు కేటాయించాలని కోరారు. లింగ సమానత్వం, సమ్మిళిత పాలనకు మహిళా బిల్లు చాలా కీలకమని అయినా, ఆ బిల్లు చాలా కాలం పాటు పెండింగ్‌లో ఉండిపోయిందన్నారు.ప్రజాస్వామ్యంలో మహిళా ప్రాతినిధ్యాన్ని పెంచడం చాలా ముఖ్యమన్నారు. దేశ జనాభాలో 50 శాతం వరకు మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారన్న కవిత చట్ట సభల్లో మాత్రం మహిళలకు ఓటు లభించడం లేదని అన్నారు.

అందుకే అందరం కలిసి మహిళా బిల్లు కోసం పట్టుబట్టాలన్నారు. అన్ని పార్టీలు కలిసి వస్తేనే కేంద్రం దిగివస్తుందన్నారు. త్వరలో జరిగే పార్లమెంట్ సమావేశాలలో మహిళా బిల్లుపై అందరు కలసి కట్టుగా ఒత్తిడి పెంచాలని కోరారు కవిత.బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, తమిళనాడు సీఎం, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్, ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఏపీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోపాటు దేశంలోని పలు రాజకీయ పార్టీల అధ్యక్షులకు తెలంగాణ సీఎం కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. మహిళా బిల్లు ఆవశ్యకతను గుర్తించి తన పోరాటానికి మద్దతు ఇవ్వాలని లేఖ ద్వారా కోరారు.

ఈనెల 18 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల అజెండా ఏంటో ఇప్పటికీ క్లారిటీ రాలేదు. అయితే ఇప్పటికే రాజ్యసభలో ఆమోదించబడిన మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభలో పెండింగ్‌లో ఉంది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు చేపడుతున్న కేంద్రం ఇప్పుడైనా లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు కవిత. రాజ్యాంగ సవరణలతో త్వరలోనే పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు తగిన ప్రాతినిధ్యం ఉంటుందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ చెప్పారు. ఆ రోజు ఎంతో దూరంలో లేదని చెప్పారాయన. 2047 నాటికి ప్రపంచ శక్తిగా ఎదుగుతామన్నారు. మహిళా రిజర్వేషన్ ముందుగా జరిగితే 2047 కంటే ముందే నెంబర్-1 స్థానంలో ఉంటామన్నారు. జైపూర్‌లో విశ్వవిద్యాలయ మహారాణి మహావిద్యాలయ బాలికలతో జరిగిన ఇంటరాక్టివ్ కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని( ప్రశ్న న్యూస్)** మార్కండేయకాలనీ గోదావరిఖనిలోని బ్రిలియంట్ -గ్రామర్ హై స్కూల్ లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పిల్లలు ఉపాధ్యాయులుగా మారి వారి . ప్రతిభను - చాటారు. అలాగే వారి వారి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.



వర్షం వల్ల అంతరాయం కలగకూడదని ఈ వేడుకలను స్థానిక ‘ ఎస్ ఆర్ ఆర్ ఫర్షన్ హాల్’ లో నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల డైరెక్టర్ గనముక్కుల తిరుపతి మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని వృత్తులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయు లే వారికి సరైన గౌరవం దక్కాలని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. శేషగిరి, నారాయగారావు. ఎ.రమేష్ మరియు పి. చంద్రశేఖర్ లు మాట్లాడుతూ, పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించాలని ఆకాంక్షించారు. విద్యార్థులంతా తమ ఆట పాటలతో ఆహ్వానితులను అలరించారు. అధిక సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

# స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ గా రాష్ట్రం ముందుకెళ్లాలి

**-స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్పర్సన్ పోనకా దేవసేనమ్మ పిలుపు**

**-జగనన్న ఆశయాలను పాటిద్దాం.**

**-స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కా మారుద్దాం.**



నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ గా రాష్ట్రం ముందుకు వెళ్ళాలని,జగనన్న ఆశయాలు నెరవేర్చాలని స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ పిలుపునిచ్చారు.విజయవాడలో స్వచ్ఛ ఆంధ్ర సంస్థ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొన్నారు.సంస్థ ఎం.డి గంధం చంద్రుడు ఐఏఎస్ , డైరెక్టర్లతో దేవసేనమ్మ క్లీన్ ఆంధ్రప్రదేశ్ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు.విజయవాడలోని స్వచ్ఛఆంధ్ర సంస్థ కార్యాలయంలో 23వ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి హాజరైన స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కు చేపట్టాల్సిన అంశాలపై సంస్థ ఎండి గంధం చంద్రుడు,డైరెక్టర్లతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా మరుగుదొడ్లు,ఆటోలు వంటి సమస్యలను పలువురు డైరెక్టర్లు దేవసేనమ్మ దృష్టికి తీసుకొచ్చారు.ఈ సమస్యలను ఎండి గంధం చంద్రుడితో ఆమె చర్చించి పరిశీలించాలని సూచించారు.అనంతరం స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్వచ్ఛాంధ్రప్రదేశ్ ధ్యేయంగా కృషి చేస్తున్నారన్నారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో పరిశుభ్రత ఉండేలా డైరెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారుక్లీన్ ఆంధ్రప్రదేశ్ ధ్యేయంగా ప్రతి ఒక్కరూ క్రుషి చేయాలని ఆమె వివరించారు.ఈ సర్వసభ్య సమావేశంలో నరసరావుపేట డైరెక్టర్ సుజాత, విశాఖ పట్నం సౌత్ డైరెక్టర్ లక్ష్మీ, ప్రొద్దుటూరు డైరెక్టర్ స్వరుప, అరకు డైరెక్టర్ శోభ సోమేశ్వరి,పాడేరు డైరెక్టర్ మీరా,ఇచ్చాపురం డైరెక్టర్ క్రిష్ణారావు,దెందులూరు డైరెక్టర్ సూర్యచంద్రరావు,తదితరులతోపాటు నాయకులు కోదండరామయ్య పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**-ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



ఓజిలి (ప్రశ్న న్యూస్) డాక్టర్ సర్వేపల్లి జయంతిని పురస్కరించుకుని జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఓజిలి మండలంలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారిని శైలజ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.

మంగళవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓజిలి తాసిల్దార్ శివరామ సుబ్బయ్య, ఎంపీడీవో రజనీకాంత్, ఎంఈఓ శైలజ, ఎంఈఓ టు చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగాపాల్గొన్నారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు ఈగ బాలయ్య,ను మండల ఉత్తమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పి అంజనమ్మ, కే జగదీశ్వరి టీ ప్రభావతి కేబి కృష్ణయ్య రాజు, ఎం. రవి సుందర్ రాజు, జి హిమజ ఈ మల్లికార్జున్ కే నాగేశ్వరరావు ఎం. వసంత్ కుమార్. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా పూలమాలలు వేసి శాలువతో మెమొంటోళ్లు అందజేసి అధికారులు ఉపాధ్యాయులతో కలిసి వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం తాసిల్దార్ శివరామ సుబ్బయ్య, ఎంపీడీవో రజనీకాంత్ మాట్లాడుతూ సమాజశ్రేయస్సు ప్రధాత ఉపాధ్యాయుడేనని అన్నారు. అంతేకాదు నవభారత నిర్మాణంలో ఉపాధ్యాయుని పాత్ర ఎనలేనిదని అన్నారు.చాలామంది ఉపాధ్యాయులు ఆదర్శవంతంగా పనిచేస్తున్నారని అన్నారు. అందుకే సమాజం, దేశం అభివృద్ధిబాటలో నడుస్తుందని అన్నారు. విద్యాశాఖ అధికారిని శైలజ మాట్లాడుతూ ఉపాధ్యాయవృత్తికి మించినపని మరోటిలేదని అన్నారు. మంచిసమాజాన్ని నిర్మించటంలో ఉపాధ్యాయులే కీలకమని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని కీర్తిని తీసుకువచ్చారని కొనియాడారు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ రాష్ట్రపతిగా ఎదిగి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారన్నారు.

మాతృదేవో భవ ,పితృదేవోభవ ,ఆచార్యదేవోభవ అంటారు అని అన్నారు. పెద్దలు తల్లితండ్రుల తర్వాత గురువులకు అంతటి ప్రధానేత ఉంటుందని అన్నారు .గురువు అంటే మనలోని అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని ప్రత్యేక స్థానం కల్పించారు సెప్టెంబర్ ఐదున డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ప్రతి ఏటా జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు . అందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులకు కష్టపడి విద్యను నేర్పించి మరెన్నో ఉత్తమ అవార్డులు పొందాలని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు ,ఉపాధ్యాయులు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.



# అనుష్కతో పనిచేయడం అదృష్టం

## సినిమాకు కథనే హీరో అన్న నవీన్ పోలిశెట్టి

ఈ సినిమాలో నేను అనుష్కతో కలిసి నటిస్తున్నాని తెలిసినప్పుడు పైకి పెద్దగా స్పందించలేదు కానీ, లోలోపల ఆనందంతో మాటల్లో వర్ణించలేదు. ఆమె నటించిన 'అరుంధతి' నాకు ఇష్టమైన సినిమా. అలాంటిది ఆమెతో కలిసి నటించడం చాలా సంతోషాన్నిచ్చింది. మేమే ఈ చిత్రం ఎందుకు చేశామన్నది సినిమా చూశాక మీకు తెలుస్తుందని నవీన్ పోలిశెట్టి అన్నారు. ఆయన కథానాయకుడిగా అనుష్క కథానాయికగా నటించిన చిత్రం 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి'. పి.మహేష్‌బాబు దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మించింది. ఈ నెల 7న విడుదల కానుందీ సినిమా. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతిరత్నాలు సక్సెస్‌ని ముందే ఊహించాం. అయితే అంత భారీ విజయం సాధిస్తుందని ఏమాత్రం అనుకోలేదు. దీంతో ఆ తర్వాత ఎంచుకునే కథ ప్రేక్షకుల అంచనాలకు మించేలా ఉండాలన్న బాధ్యత నాపై పడింది. ఈ క్రమంలో చాలా కథలు విన్నా. ఓ కథ విని వారాలు గడుస్తున్నా.. మళ్లీ మళ్లీ అదే గుర్తొస్తుందంటే అందులో ఓ మ్యాజిక్ ఉందని అర్థం. మహేష్ ఈ కథ వినిపించాక నాకు అదే అనుభూతి కలిగింది. తను రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ జానర్‌లోనే ఇంతవరకు రాని ఓ విభిన్నమైన కథను సిద్ధం చేశాడు. అది నాకు బాగా నచ్చింది. అలాగే మా జోడీ యూనిక్‌గా అనిపించింది. సినిమాలో నాకు, అనుష్కకి మధ్య నాన్‌స్టాప్ కామెడీ ఉంటుంది. తెరపై చూస్తేనే ఆ కిక్ తెలుస్తుంది. విజిల్స్ మోత మోగుతుంది. కృష్ణాష్టమి రోజు విడుదల కానున్న ఈ చిత్రం కృష్ణుడు ఎలా అల్లరి చేస్తాడో.. మా చిత్రం కూడా అంతే అల్లరిగా ఉంటుంది. ఇందులో స్టాండప్ కమెడియన్‌గా కనిపిస్తా.నిజమైన స్టాండప్ కామెడీ స్టూడియోలో చిత్రీకరణ జరిపాం. ట్రైలర్‌లో ఓ బోల్డ్ డైలాగ్ ఉంది. దానికి ఓ కారణం ఉంది. తెరపై చూసినప్పుడు మీరు దాన్ని ఎంజాయ్ చేస్తారు. గత ఏడాది ప్రారంభించిన ఈ చిత్రాన్ని వేసవిలో విడుదల చేయాలనుకున్నాం. సినిమా నాణ్యత కోసం కాస్త టైమ్ తీసుకోవలసి వచ్చింది.

# టిల్లు స్క్వేర్ విడుదల మరింత ఆలస్యం




డీజే టిల్లు ఈ సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇక, ఈ మూవీ సీక్వెన్స్ కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. అందులోనూ ఈ సెకండ్ పార్ట్ లో అనుపమ హీరోయిన్ కావడంతో మరింత హైప్ పెరిగింది. ఇటీవల కొన్ని పాటలు విడుదల చేయగా, అది చూసిన తర్వాత మరిన్ని అంచనాలు పెరిగాయి. కానీ, ఈ మూవీ మాత్రం విడుదల ఆలస్యమౌతూ వచ్చింది. ఇప్పటికే ఈ మూవీ చాలా సార్లు విడుదల చేస్తామని చెబుతూ వచ్చారు. ప్రతిసారీ వాయిదా అవుతూ వచ్చింది. సెప్టెంబర్ లో విడుదల పక్కా అనుకున్నా ఈసారి కూడా వాయిదా పడింది. మూవీ టీమ్ విడుదల విషయంలో తాజాగా ఓ ప్రకటన ఇచ్చింది. ఆలస్యమైనా బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తామని వారు చెప్పడం విశేషం. అయితే, ఈ మూవీ వాయిదా పడింది అనే విషయం దాదాపు అందరికీ తెలిసిపోయింది. సెప్టెంబర్ 15న మూవీ అంటే, ఈ పాటికి ప్రమోషన్స్ హీట్ పెంచేవారు, కనీసం ట్రైలర్ అయినా విడుదల చేయాల్సి ఉంది. కానీ, అది కూడా చేయలేదు. దానిని పట్టే ఈ మూవీ ఇప్పుడు రావడం లేదనే విషయంలో క్లారిటీ వచ్చింది. ఆ తేదీన ఇప్పటికే స్కంద, చంద్రముఖి 2, మార్క్ ఆంటోనీ లు విడుదలవ్వడానికి రెడీ అయ్యాయి. అంతేకాదు, ఈ మూవీ లు ఇప్పటికే ట్రైలర్లు కూడా విడుదల చేశారు. ప్రమోషన్స్ కూడా హీట్ పెంచేశాయి. అవి జనాల్లోకి బాగా వెళ్లిపోయాయి. టిల్లు స్క్వేర్ రావడం లేదు అనే విషయం అందరికీ అర్థమయ్యాక, ఇప్పుడు ఆలస్యంగా సారీ అంటూ చెప్పడం ఏంటి టిల్లూ బ్రో అనే కామెంట్స్ వినపడుతున్నాయి. ఇక, మొదటి భాగం లో సిద్దు జొన్నల గడ్డ చెప్పిన డైలాగుల తో పాటు, నేహా శెట్టి అందాలు సినిమాకి హైలెట్ గా నిలిచాయి. మూవీ విజయం సాధించడానికే ఇవే కారణం. మరి రెండో భాగంలో ఆ మ్యాజిక్ వర్కౌట్ అవుతుందో లేదో చూడాలి.

## బాలీవుడ్‌లోనూ అనిరుధ్ సరిగమలు

ఈ మధ్య కాలంలో సౌత్ హీరోలు, దర్శకులు బాలీవుడ్ హీరోలు, దర్శకులను మించి పారితోషికం తీసుకుంటున్నారు. హీరోలు, దర్శకులు మాత్రమే కాకుండా బాలీవుడ్ లో అత్యధిక పారితోషికం దక్కించుకుంటున్న సంగీత దర్శకులు కూడా సౌత్ వారే కావడం విశేషం. చాలా కాలం నుండి బాలీవుడ్ సంగీత దర్శకులతో పోల్చితే రెహమాన్ కి అత్యధిక పారితోషికం అందుతోంది. ఇప్పుడు ఆయనకు పోటీగా అనిరుధ్ వచ్చినట్లు అనిపిస్తుంది. ఈ మధ్య కాలంలో అనిరుధ్ వరుసగా సినిమాలు కమిట్ అవుతున్నాడు. సక్సెస్ రేటు కూడా భారీగా ఉంది. అందుకే అనిరుధ్ ఏకంగా తన పారితోషికంను రూ.10 కోట్లకు పెంచారు అంటూ తమిళ సినీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. భారత్‌లో అత్యధిక పారితోషికం తీసుకుంటున్న సంగీత దర్శకుడిగా అనిరుధ్ దీంతో నిలిచే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే రూ.10 కోట్ల పారితోషికం తీసుకుంటున్నాడా లేదంటే ముందు ముందు చేయబోతున్న సినిమాలకు అందుకుంటాడా అనేది చూడాలి. మొత్తానికి అనిరుధ్ పారితోషికం హాట్ టాపిక్‌గా మారింది.

# 20 ఏళ్ల తరవాత విజయ్‌తో స్నేహ జోడీ

### - గోల్డెన్ ఆఫర్ అంటూ కామెంట్స్



నటి స్నేహకు గోల్డెన్ ఆఫర్ దక్కిందని కోలీవుడ్ కోడై కూస్తోంది. 20 ఏళ్ల తర్వాత విజయ్‌తో జోడీ కట్టబోతోందని తమిళ మీడియా ప్రచారం చేస్తోంది. తాజాగా 'లియో' చిత్రం షూటింగ్ పూర్తి చేసుకున్న విజయ్ తన 68వ చిత్రం ప్రారంభించడానికి రెడీ అవుతున్నారు. వెంకట ప్రభు ఈ చిత్రానికి దర్శకుడు. ఇందులో విజయ్ తండ్రీ కొడుకులుగా డ్యూయల్ రోల్ చేయబోతున్నట్లు సమాచారం. కొడుకు పాత్రకు జోడీగా ప్రియాంక మోహన్‌ను ఎంపిక చేశారు. తండ్రి పాత్రకు విజయ్ సరసన హీరోయిన్ గురించి ఇప్పుడు వేట మొదలైంది. తొలుత ఈ పాత్రకు సూర్య భార్య జ్యోతికను అనుకున్నట్లు ప్రచారం జరిగింది. తర్వాత ఆమె అంగీకరించలేదని తెలిసింది. సిమ్రన్‌ను ప్రయత్నించారు. ఆమె కూడా వర్కవుట్ కాలేదు. దాంతో తాజాగా స్నేహ పేరు ప్రచారంలోకి వచ్చింది. విజయ్, స్నేహ కలిసి 20 ఏళ్ల క్రితం ' వశీకర' చిత్రంలో నటించారు. మళ్లీ ఇన్నేళ్లకు విజయ్‌తో జత కట్టే అవకాశం వచ్చిందని గాసిప్పులొస్తున్నాయి.ప్రస్తుతం స్నేహ, తెలుగు, తమిళ బాషల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్ నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలనే ఎంచుకుంటుంది. మరి ఈ చిత్రంలో ఓల్డ్ విజయ్‌కు భార్య అంగీకరిస్తుందా? లేదా అన్నది తెలియాల్సి ఉంది. కోలీవుడ్ సమాచారం మేరకు స్నేహ అంగీకరించిందనే చెబుతున్నారు. అయితే అధికారికంగా ప్రకటించలేదు. ప్రస్తుతం ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ పనులు లండన్‌లో జరుగుతున్నాయి. త్వరలోనే ఈ చిత్రం సెట్స్ మీదకు వెళ్లనుంది. సిద్ధమవుతున్నారు. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మించడానికి సన్నాహాలు చేస్తుంది.



# 15 ఏళ్ల సినిమా కెరీర్ పూర్తి చేసుకున్న నాని




ఎంచుకున్న పాత్రకు పూర్తి స్థాయిలో న్యాయం చేసే స్టార్స్ లో నాని ఒకరు. అష్టాచమ్మ సినిమాతో హీరోగా తన కెరీర్ మొదలు పెట్టినా అసలు అతను పరిశ్రమలోకి వచ్చిన నాని మొదట అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేశారు. అలా అసిస్టెంట్‌గా చేస్తున్న టైంలో ఇంద్రగంటి మోహనకృష్ణ నానిని హీరోగా పరిచయం చేశారు. మెయిన్ గోల్ హీరోయినే అయినా వచ్చిన ఛాన్స్ వదలకూడదు అన్నట్టుగా దర్శకత్వ శాఖలో పని చేశాడు నాని. అలా అసిస్టెంట్ డైరెక్టర్ గా మొదలు పెట్టి హీరోగా మారిన నాని అష్టా చమ్మా నుంచి కెరీర్ గ్రాఫ్ పెంచుకుంటూ సక్సెస్ ఫుల్ గా 15 ఏళ్లు పూర్తి చేసుకున్నాడు. తెర మీద నానిని చూడగానే మన పక్కింటి కుర్రాడిలా అనిపిస్తాడు. అదే అతనికి ప్లస్ పాయింట్. ఇక ఎలాంటి పాత్ర ఇచ్చినా సరే పర్ఫెక్ట్ గా సూట్ అవుతాడు. అందుకే అతని సినిమాలు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యేలా చేశాయి. తన సహజ నటనకు న్యాచురల్ స్టార్ అన్న ట్యాగ్ లైన్ ని కూడా వచ్చేలా చేసింది. అష్టాచమ్మా నుంచి మొదలైన నాని సినీ జర్నీ ఈ మార్చిలో వచ్చిన దసరా వరకు కెరీర్ లో ఒక్కో మెట్టు ఎక్కుతూ వచ్చాడు. ముఖ్యంగా దసరాతో తన వల్ల కాదని అనుకున్న మాస్ ఫీట్ కూడా సూపర్ హిట్ కొట్టి సత్తా చాటాడు నాని. ప్రతి సినిమాకు తన పరంగా 100కి 100 శాతం కష్టపడి పనిచేసిన నాని హిట్ అయిన సినిమాను ప్రోత్సాహంగా తీసుకుని ఫెయిల్ అయిన సినిమాతో పాఠాలు నేర్చుకుని కెరీర్ కొనసాగిస్తూ వచ్చాడు. ముఖ్యంగా ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చిన నాని న్యాచురల్ స్టార్ గా 15 ఏళ్లు సక్సెస్ ఫుల్ కెరీర్ కొనసాగించడంలో అతని ప్రతిభ ఏంటన్నది చెప్పొచ్చు. నాని సినిమాలకు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఉంటుంది. నాని సినిమా కచ్చితంగా బాగుంటుంది అని నమ్మే ఆడియన్స్ అతని సినిమాలన్నీ రెగ్యులర్ గా చూస్తుంటారు. నాని చేసిన 29 సినిమాల్లో నాని కొత్త వారితో చేసిన సినిమాలే ఎక్కువ. తన కెరీర్లో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న దసరా సినిమాతో కూడా శ్రీకాంత్ ఓదెల అనే దర్శకుడిని పరిచయం చేశాడు నాని. టాలెంట్ ఉన్న వారిని ప్రోత్సహిస్తూ నాని అలా కూడా తన మంచి మనసు చాటుకుంటున్నాడు. సినీ పరిశ్రమలో 15 ఏళ్లు పూర్తి చేసుకున్న నానికి శుభాకాంక్షలు తెలిపారు.

# పార్టీలు మార్చే జంపింగ్ నాయకుల పరిస్థితి ఏమిటి.?

**- కాంగ్రెస్, బిజెపి పార్టీలో చేరికలు ఉండబోవా.? - పోటీ చేసే అభ్యర్థుల బయోడేటాలను తీసుకున్న పార్టీలు**

**- జెంపింగ్ నాయకులకు పార్టీలో ఎమ్మెల్యే టికెట్లు ఖరారు చేయరా.?**

**- జెంపింగ్ నాయకులు చేరికలు లేకపోతే కాంగ్రెస్, బిజెపి పార్టీ ల పరిస్థితి ఏమిటి.?**



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ బిజెపి పార్టీలు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వారి వ్యక్తిగత సమాచారాన్ని తెలపాలని ఎన్ని సంవత్సరాల నుంచి పార్టీలో పని చేస్తున్నారని వివరాలు సేకరించారు. అలాగే నియోజకవర్గ నుంచి పోటీ చేసే అభ్యర్థులు తమ వ్యక్తిగత వివరాలను పార్టీ ఆఫీసులో సమర్పించాలని కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రతి నియోజకవర్గ నుంచి 5 నుంచి 10 మంది పోటీలో ఉన్నామని తమ వ్యక్తిగత సమాచారాన్ని గాంధీభవన్లో ఫీజు కట్టి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమర్పించారు. బిజెపి పార్టీ అభ్యర్థులు ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారో తమ వ్యక్తిగత సమాచారాన్ని పార్టీ ఆఫీసులో తెలపాలని ఈనెల 4 తారీఖు నుండి 10 తారీకు వరకు ఎమ్మెల్యేలుగా పోటీ చేసేవారు తమ వ్యక్తిగత సమాచారాన్ని బిజెపి పార్టీ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను సిద్ధం చేస్తున్నట్టు సమాచారం, బిజెపి పార్టీ పదవ తారీకు తర్వాత కాంగ్రెస్ పార్టీలో కూడా ఇతర పార్టీ నుంచి వచ్చిన జంపింగ్ నాయకులకు ఎమ్మెల్యే టికెట్లు ఇస్తామని చెప్పి పార్టీలో చేర్చుకోరా మరి.? కాంగ్రెస్ బిజెపి పార్టీలో చేరికలు లేకపోతే ఏమిటి వారి పరిస్థితి.? కాంగ్రెస్ పార్టీకి 119 స్థానాల్లో అభ్యర్థులు ఉన్న గెలిచే సత్తా ఎంతమందికి ఉందని ప్రశ్నిస్తున్నారు. బిజెపి పార్టీలో చాలా చోట్ల పార్టీలో బలమైన నాయకులు లేక ఇతర పార్టీ అభ్యర్థులను బీజేపీ పార్టీ నాయకులు చేర్చుకోవాలని నిర్ణయం తీసుకున్నారని మరి ఇప్పుడు 10వ తారీకు తర్వాత చేరే నాయకులకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వారు అర్హులు కాదా.? అని బిజెపి నాయకులు హై కమాండ్ ను ప్రశ్నిస్తున్నారు. బిజెపి పార్టీ కార్యాలయంలో ఎందుకు వ్యక్తిగత సమాచారాన్ని తీసుకుంటున్నారని కొత్తగా చేరే వారి పరిస్థితి ఏమిటని అధిష్టానం నిర్ణయానికి బిజెపి పార్టీ నాయకులు కొత్తగా పార్టీలో చేరే వారు అధిష్టానం మాటకు విలువ నిస్తారా.? ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ 115 మంది అభ్యర్థులను ప్రకటించి ముందు వరుసలో ఉందని మిగతా పార్టీ నాయకులు అభ్యర్థులను ప్రకటించాలన్న భయపడుతున్నారని ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లో నాటుకుపోయాయని ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఎక్కడ పోయినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మరి కాంగ్రెస్ బిజెపి నాయకులు ఇప్పటికీ అభ్యర్థులను ప్రకటించకుండా కాలయాపన చేస్తున్నారని క్షేత్రస్థాయిలో ఇప్పటినుంచి కష్టపడి ప్రజల్లో మమేకమై వారి కష్టసుఖాల్లో అభ్యర్థులు పాలుపంచుకుంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించవచ్చు తీరా టైం వరకు అభ్యర్థుల్ని ప్రకటించకుండా కాలయాపన చేస్తే నష్టం వాటిల్లక తప్పదని క్షేత్రస్థాయిలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రజలతో మమేకమై వారి సమస్యలను తీర్చుకుంటూ పార్టీ కార్యక్రమాలు చేసుకుంటూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు బలోపేతం అవుతున్నారని కాంగ్రెస్, బిజెపి పార్టీలో కూడా తమ అభ్యర్థులను త్వరగా ప్రకటిస్తే క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తీర్చడంలో అభ్యర్థులు పాటుపడతారని ఇప్పటికైన కాంగ్రెస్, బిజెపి నాయకులు కొత్తవారిని పార్టీలో చేర్చుకుంటే పార్టీలు బలోపేతం అవుతాయని కాదు పాత వారితోనే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేద్దాం అనుకుంటే జంపింగ్ నాయకుల వలన పార్టీలకు కష్టాలు పడక తప్పదని బలమైన అభ్యర్థుల్ని నిలబడితేనే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు గట్టి పోటీని ఇవ్వగలమని కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

# గాడి తప్పిన ఎర్రని సిరా



## భూఆక్రమణలకై ఉరూతలూగుతున్న ముసుగు జర్న..."లిస్ట్"

**- ఎర్రని పుస్తకాన్ని మలినం చేస్తున్న ఓ నల్లని అక్షరం**

**- సమాజానికి మంచిని చూపాల్సిన జర్నలిస్టు తోటి జర్నలిస్టులపైనే కుట్రలా.?**



శ్రీ కృష్ణానగర్ పార్కు స్థలం కబ్జా



**పీర్జాదిగూడ (ప్రశ్న న్యూస్)** కమ్యూనిస్ట్ కు ప్రజల్లో ఉన్న అనుబంధాలను,అభిమానాన్ని అసరా చేసుకొని ప్రజా వ్యతిరేక విధా నాలకు పాల్పడుతూ జర్నలిస్టు ముసుగులో కలానికి కలంకం తెస్తున్నారు .మేడిపల్లి లో తన ఎర్రని సిరాను రూటు మార్చడంతో అవినీతికే సైఅంటోంది. అవినీతి అక్రమాలను అడ్డుకోవాల్సిన జర్నలిస్టు కలం అక్రమాల వైపే రంకెలేస్తుండటం ఇదెక్కడి ఇజమో మరీ.? అని ముక్కున వెలేసుకుంటున్నారు ప్రజలు. జర్నలిజంతో సమాజానికి మంచిని చూపాల్సిన జర్నలిస్టు తోటి జర్నలిస్టులపైనే కుట్రలు, కుతంత్రాలకు చేయడం సరికొత్త చరిత్రకు తెరతీయడంలో ఆందోళన కల్గించే అంశం. సమాజానికి బాధ్యత గల పౌరుడిగా మంచి చూపేవాడే గాడి తప్పి వ్యక్తిగత ప్రయోజనాలకై చోటామోటా రాజకీయ నాయకులతో చేతులు కలిపి తన కలాన్ని తాకట్టు పెట్టి భూఆక్రమణలకై ఉరూతలూగుతున్న ఓ ఎర్న....."లిస్ట్" అనువుగా తయారు చేసి వినియోగంలోకి తెచ్చారు. 3వ డివిజన్ లోని శ్రీకృష్ణానగర్ పార్కు స్థలాన్ని కబ్జా చేసిన భూ యజమానికి అనుకూలంగా వ్యవహరించి కాలనీవాసులను భయభ్రాంతులకు గురి చేసినందులకు తాయితాలుగా లక్షా బహుమానంగా అందుకున్నాడు మన "ఎర్న లిస్ట్"బోడుప్పల్ సర్వేనంబర్ 3లో ప్రభుత్వ భూమి నిర్మాణం చేస్తున్న ఇల్లు యజమాని వద్ద పార్టీ పేరుతో ,పత్రిక పేరున లక్షా 10వెయ్యిల ముడుపులు అందుకున్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. పీర్జాదిగూడ కార్పోరేషన్లో ప్రజా ప్రతినిధుల వద్ద నెలనెల మాముళ్ళు తీసుకుంటూ వారికి అనుకూలంగా వ్రాస్తూ,వ్యతిరేకించి ఫిర్యాదు చేసిన వామపక్ష నాయకులపై లేనిపోనివి కల్పించి ఆధిష్టానానికిఫిర్యాదు చేస్తుంటాడని కామ్రేడ్ లు వాపోయిన సందర్భాలు కోకొల్లలు ఉన్నాయని కామ్రేడ్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోడుప్పల్ నుండి చిలుకానగర్ కు వెళ్ళె ప్రధాన రహదారిలో కాంగ్రెస్ నాయకుడిని ఆడ్డుపెట్టుకొని గతంలో ప్రభుత్వ టాయిలెట్ స్థలాన్ని కబ్జా చేసి బోరు వేసి ఇంటి నిర్మాణానికి పూనుకోవడంతో స్థానిక నాయకులు తహసీల్దార్,కమిషన్ కు ఫిర్యాదు చేయడం, వివిధ దినపత్రికలో కథనాలు రావడంతో నిర్మాణాన్ని ఆపి వేసి పైరవీలు నడిపిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. హూడా కాలనీలో ఓ ఇంటి నిర్మాణంపై విలేకరుల పేరున 1లక్ష 50తీసుకున్నారని సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతుంది వార్త.

గత నాలుగు నెలల క్రితం హేమనగర్ ప్రధాన రహదారిపై ఇల్లును మున్సిపల్ ఆధికారులు కూల్చివేయడంతో నిర్మాణాదారుడి నుండి డబ్బులు తీసుకొని కూల్చివేయించాడని వివిధ చానెల్,సామాజిక మాధ్యమాలలో రాగా కార్పోరేటర్ ఇంట్లో యజమానిని బెదిరించి తిరిగి అబద్ధం చెప్పానని వీడియో చెయించి ప్రచారం చేయించిన ఘనుడు మన ఎర్నలిస్ట్.

బోడుప్పల్ కార్పోరేషన్ పరిధిలోని మహలక్ష్మీ నగర్ కాలనీలో లేఅవుట్ నిబంధన ప్రకారం పిల్లలు అడుకోవడానికి వదిలిన పార్కు స్థలాన్ని చోటా నాయకుడితో చేతులు కదిపి దొంగతనంగా తన బామర్ది పేరున రిజిస్ట్రేషన్ చేసుకొన్నరు. తెరుకున్న కాలనీవాసులు జర్నలిస్టుకు భయపడి పార్కుస్థలం కబ్జా అయిందని కార్పోరేషన్ లో ఫిర్యాదు చేశారు. కోర్టులో కేసు వేసి పార్కు స్థలంలో పిల్లలు అడుకోవడానికి వరంగల్ జాతీయ రహదారి మేడిపల్లిలో హెూర్డింగ్ ఏర్పాటుకు సహకరించినందుకు కారు బహుమతిగా అందుకున్నరా.?

గతంలో స్థానిక ఎన్నికల్లో పూర్తిగా ప్రభుత్వంలో ఉన్న పార్టీకి సహకరిస్తూ వ్రాతలు వ్రాస్తూ మంత్రి పేరు చేప్తూ భయభ్రాంతులకు గురి చేసిన సంఘటనలు చాలా ఉన్నాయి.ఇలా అతనిపై ఏ రాజకీయ నాయకుడి తలుపు తట్టిన వారు చెప్పె వాటితో ఓ పుస్తకం వ్రాయవచ్చని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు.

## జీతాలు రావడంలేదని హెూంగార్డ్ ఆత్మహత్యాయత్నం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రెండు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని మనస్థాపం చెంది ఓ హెూంగార్డు వంటికి నిప్పంటించుకునిఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఎలా ఉన్నాయి. రక్షా పురానికి చెందిన రవీందర్( హెచ్ జి 8025) పాత బస్తి చాంద్రాయణగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో హెూంగార్డుగా పని చేస్తున్నాడు.గత రెండు నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదని మనస్థాపం చెందిన రవీందర్ మంగళవారం గోశామహల్ హెూంగార్డు హెడ్ ఆఫీస్ ముందు వంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకున్నాడు. ఈ ఘటనలో రవీందర్ కు తీవ్ర గాయాలు కావడంతో తోటి సిబ్బంది ఆయనను వెంటనే ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. 55% కాలిన గాయాలతో రవీందర్ చికిత్స పొందుతున్నాడు.

## అధికారికంగా తెలంగాణ విమోచన గతేడాది మాదిరగానే ఉత్సవాలు: కిషన్ రెడ్డి




**హైదరాబాద్** (ప్రశ్న న్యూస్): తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17ను గత సంవత్సరం మాదిరిగానే సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సారి కూడా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోనే అధికారికంగా నిర్వహిస్తామన్నారు. అతిథులుగా ఎవరు వస్తారన్నది ఇంకా ధృవీకరణ కాలేదని పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలవగా ముందు కేసీఆర్ అధికారకంగా నిర్వహిస్తామన్నారని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చిన తరువాత.. అధికారంలోకి వచ్చి ఇప్పుడు మాట తప్పారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మజ్లిస్ పార్టీకి ఒవైసీ ఒత్తిడి తలొగ్గి విమోచన కార్యక్రమాలు చేయడం లేదని కిషన్ రెడ్డి విమర్శించారు. ఒవైసీ కేసీఆర్ భయపడి కార్యక్రమాలు చేయడం లేదన్నారు. ఆనాటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ తెలంగాణ గడ్డపైనా జెండా ఎగురవేశారన్నారు. ఇప్పుడు 70 ఏళ్ల తరువాత మళ్లీ అభినవ సర్దార్ వల్లభాయ్ పటేల్ అయిన అమిత్ షా జెండా ఎగుర వేశారన్నారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అమృత్ మహోత్సవాలు చేశామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## ఉదయనిధి వ్యాఖ్యలను తప్పుపట్టిన మమత, కేజ్రీవాల్



**న్యూఢిల్లీ** (ప్రశ్న న్యూస్): తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే పార్టీ అధినేత తనయుడు ఉదయనిధి స్టాలిన్ ఇండియా లో ఉదయనిధి వ్యాఖ్యలు కలకలం రేపాయి. కూటమిలోని పార్టీలు సనాతన ధర్మానికి అనుకూల, వ్యతిరేక పార్టీలుగా విడిపోయాయి. దీంతో వచ్చే ఏడాది రాష్ట్ర ఎన్నికలు, సార్వత్రిక ఎన్నికలు ఉండడంతో ఇండియా ను డైలమాలోకి పడేశాయి. ఉదయనిధి మాటలు కూటమిలో అలజడి రేపుతున్నాయి. దీంతో కూటమిలోని పార్టీలు దిద్దుబాటు చర్యలు చేపట్టాయి. వచ్చే ఎన్నికల్లో ఉదయనిధి మాటలు కూటమికి నష్టాన్ని కలిగిస్తాయని భావించిన పార్టీలు నష్ట నివారణ చర్యలు చేపట్టాయి.కూటమిని ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున అరవింద్ కేజ్రీవాల్, తృణమూల్ కాంగ్రెస్ అధినేత మమతాబెనర్జీలు ఉదయనిధి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. భారత్ సెక్యులర్ దేశమని, ఏ మతాన్ని కించపరిచే ఉద్దేశం కూటమికి మంచిది కాదని, అన్ని మతాలను గౌరవించడమే తమ పార్టీల విధానమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మాత్రం ఏ విధంగాను స్పందించలేదు. కీలక పార్టీలకు చెందిన మరికొందరు సీనియర్ నేతలు మౌనం పాటిస్తున్నారు. బీజేపీ మాత్రం ఉదయనిధి వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపట్టింది. 'మారణహోమానికి పిలుపు'తో సమానమని వ్యాఖ్యానించింది.. ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ ముక్త్ భారత్ గురించి మాట్లాడుతున్నారు. దీని అర్థం కాంగ్రెస్ సభ్యుల హత్య కాదా? అంటూ ఉదయనిధి నిలదీశారు. సనాతన ధర్మం అంటే ఏంటని ప్రశ్నించారు. కొన్ని వందల ఏళ్ల క్రితం, మహిళలు చదువుకోకూడదని చెప్పారని, మహిళలు తమ శరీరాన్ని కప్పి ఉంచుకోకూడదని, దేవాలయాల్లోకి ప్రవేశించకూడదని నియమాలు ఉన్నాయని, తాము అన్నింటిని మార్చామన్నారు. ఇది ద్రవిడ నమూనా అన్నారు. హిందూ సంఘాల నుంచి విమర్శలు వచ్చినా తాను మాత్రం తగ్గేది లేదన్నారు.

సనాతన ధర్మంలోని లోపాలపై పదే పదే విమర్శలు చేస్తానంటూ వ్యాఖ్యానించారు.రామనగరి అయోధ్యలో ఉదయనిధి స్టాలిన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. సనాతన హిందూ ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు గానూ అయోధ్యలోని సన్యాసి కంటోన్మెంట్‌కు చెందిన సంత్ జగత్ గురు పరమహంస ఆచార్య ఉదయనిధి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇదే సమయంలో ఉదయనిధి ఫోటోలో తలను కత్తితో పొడిచారు. డీఎంకే నేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి తలను తీసుకువచ్చే వారికి రూ. 10 కోట్లు రివార్డ్ ఇస్తానని పరమహంస ప్రకటించారు. అయితే, ఎవరూ ఆ పని చేయకపోతే.. తానే స్వయంగా ఉదయనిధి తలను తీసేస్తానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఇందుకోసం కత్తిని కూడా సిద్ధం చేశానని అన్నారు. ఉదయనిధికి ఇతర మతాల గురించి ఇలాగే మాట్లాడే ధైర్యం ఉందా అంటూ ప్రశ్నించారు. ఇతర మతాలపై ఉదయనిధి వ్యాఖ్యలు చేసి ఉంటే ఈపాటికి ముక్కలు ముక్కలై ఉండేవాడని పరమహంస ఆగ్రహం వ్యక్తం చేశారు. సనాతన ధర్మం మానవతావాదం, అహింసకు మద్దతుగా ఉంటుంది. సనాతన ధర్మాన్ని నమ్ముకున్న తాము మానవతావాదులమన్నారు. చెడును కూడా అంతమొందించే ధైర్యం ఉందన్నారు. రాక్షసులను కూడా మట్టుబెట్టే తత్వాన్ని సనాతన ధర్మం నేర్పుతుందని, ఉదయనిధి ఇప్పుడు రాక్షసుడేనని వ్యాఖ్యానించారు

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588